ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 01, ఆగస్టు 2026 16 పేజీలు



భద్రాచలం, జూలై 31( ప్రభాతవార్త ): గోదావరి మళ్లీ ఉప్పొంగి తన ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో సమ్మక్క సాగర్ నుంచి ఏకంగా 17 లక్షల 32 వేల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల కావడంతో భద్రాచలం వద్ద గోదావరి ప్రమాదకర స్థాయికి చేరువవుతోంది. శుక్రవారం ఉదయం 10 గంటలకి భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం 43 అడుగులకు చేరుకొని గాని జిల్లా కలెక్టర్ మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఇట్టి వరద ఉధృతి క్రమ క్రమంగా ఉధృతంగా పెరుగుతూ మధ్యాహ్నం 3 గంటల 48 నిమిషాలకు 48 అడుగులకు చేరుకొన్నది. రెండో ప్రమాద హెచ్చరిక చేరుకోగానే జిల్లా కలెక్టర్ హుటాహుటిన అధికారులను అప్రమత్తం చేస్తూ రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.



# ఉగ్ర గోదావరి

## జలదిగ్బంధంలో భద్రాద్రి

- భద్రాచలంపై ముప్పు మేఘాలు
- భద్రాచలం చుట్టూ ముంపు వలయం
- రాత్రి 10గంటలకు 51.7 అడుగుల ఎత్తున ప్రవహిస్తున్న గోదావరి
- ఆందోళనలో ప్రజలు
- గంట గంటకూ పెరుగుతున్న గోదావరి...అధికారుల్లో హైఅలర్ట్
- లోతట్టు గ్రామాల ప్రజలు... పునరావాస కేంద్రాలకు తరలింపు
- ములుగు-భూపాలపల్లి వరద ఉధృతి నేరుగా భద్రాచలంపైనే ప్రభావం
- రోడ్లు జలమయం... తెగిపోతున్న రాకపోకలు
- పర్యాటక ప్రాంతాలకు నో ఎంట్రీ... పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు
- గర్భిణులు, వృద్ధులపై ప్రత్యేక దృష్టి... ముందస్తు తరలింపు
- వరద ముంపుపై కలెక్టర్ అంకిత్ వరుస ఆదేశాలు
- గోదావరి పొంగడంతో... ఏజెన్సీలో భయాందోళనలు
- భద్రాచలం మళ్లీ 2022 వరదలను తలపిస్తుందా?
- ప్రకృతి ఉగ్రరూపం... అప్రమత్తమైన అధికార యంత్రాంగం

ప్రస్తుతం రాత్రి 10 గంటలకు అదే వేగాన్ని కొనసాగిస్తూ 51.70 అడుగుల ఎత్తున 13,55,586 క్యూసెక్కుల వరద నీరు కిందకు ప్రవహిస్తున్నది. మరొక 1.30 అడుగులు పెరిగితే గోదావరి అత్యంత ప్రమాదకర స్థాయిని దాటినట్లుగా గ్రహించి మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరుగుతుంది. పరిస్థితిని పరిశీలిస్తున్న జిల్లా అధికారులు నేడు మూడో ప్రమాద హెచ్చరిక జారీ అయ్యే అవకాశలు ఉన్నట్లు ప్రకటించారు. భద్రాచలం పరిసర ప్రాంతాల ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇప్పటికే భద్రాచలం నుండి కూనవరం వెళ్లే దారి, భద్రాద్రి నుండి చర్ల రూటు, సారపాక నుండి బూర్గంపాడు వెళ్లే రోడ్లలో రోడ్లపైకి వరద

2వ పేజీలో...







**మూడో ప్రమాద హెచ్చరిక దిశగా భద్రాచలం**









8వ పేజీలో...

**గోదావరిలో చిక్కుకున్న 30 మందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు**

# శభాష్ రాజువర్మ

### తెప్పపై గోదావరి పాయదాటి సాయం

చర్ల,జులై 31,( ప్రభాతవార్త ) గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో మండలంలోని మారుమూల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తు విధి నిర్వహన నిత్యం అప్రమత్తంగా ఉంటు రాత్రి పగలు కష్టపడుతున్నారు.



2వ పేజీలో...

## ఏదులాపురాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయండి**

**కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి పిలుపు**

ప్రభాతవార్త ఖమ్మం రూరల్
రాష్ట్రంలోనే ఏదులాపురం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిచే మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ

## ఉగ్ర గోదావరి

మొదటి పేజీ తరువాయి..

ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో గోదావరి ఉధృతి మరింత పెరగడం, రామన్నగూడెం వద్ద నీటిమట్టం వేగంగా పెరుగుతుండటం భద్రాచలానికి నేరుగా హెచ్చరిక సంకేతాలుగా మారింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ఉధృతి యథాతథంగా కొనసాగితే భద్రాచలం వద్ద నీటిమట్టం మరింత పెరిగే అవకాశముందని నీటిపారుదల అధికారులు అంచనా వేస్తున్నారు.జిల్లా కలెక్టర్ అంకిత్ అన్ని శాఖల అధికారులతో అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించి హైఅలర్ట్ ప్రకటించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని, గర్భిణులు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక రక్షణ కల్పించాలని ఆదేశించారు. ఇప్పటికే పలువురు గర్భిణీలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వైద్యశాఖ వెల్లడించింది.భద్రాచలం పట్టణంతో పాటు గోదావరి పరివాహక ప్రాంతాల్లోని చర్ల, దుమ్ముగూడెం, బూర్గంపాడు, మణుగూరు, అశ్వాపురం మండలాల్లో అధికారులు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా హెచ్చరికలు జారీ చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.ఇక ములుగు జిల్లాలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. జంపన్నవాగులో మద్యం మత్తులో ఈతకు దిగి గల్లంతైన వ్యక్తి కోసం ఎన్‌డీఆర్ఎఫ్, డీడీఆర్ఎఫ్ బృందాలు తొమ్మిది కిలోమీటర్ల మేర గాలింపు కొనసాగిస్తున్నాయి. జిల్లా ఎస్పీ స్వయంగా ఘటనాస్థలంలో పర్యవేక్షిస్తున్నారు.వాజేడు మండలంలో గోదావరి ఉధృతితో వంతెనలు నీట మునిగిపోవడంతో పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అంతర్రాష్ట్ర రవాణా పైనా తీవ్ర ప్రభావం పడింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు భయాందోళనలతో గడుపుతున్నారు. అయితే అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేశామని ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అంత ఆశాజనకంగా కనిపించడం లేదని ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి. పునరావాస కేంద్రాల సామర్థ్యం, రక్షణ చర్యలపై ఇంకా స్పష్టత అవసరమని అభిప్రాయపడుతున్నాయి. 2022లో భద్రాచలం చూసిన భారీ వరదల జ్ఞాపకాలు ఇంకా చెదరని వేళ, మళ్లీ అదే తరహా పరిస్థితులు తలెత్తుతాయా అన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో రానున్న 24 గంటలు భద్రాచలం పెద్ద పరిస్థితి అత్యంత కీలకంగా మారనున్నది. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారిక సూచనలను మాత్రమే పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి..

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు రాష్ట్ర సచివాలయంలో తన కార్యాలయంలో ఏదులాపురం మున్సిపల్ కౌన్సిలర్లతో మంత్రిగారు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యలు, చేపట్టాల్సిన పనులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రజల ఆలోచన, ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రతినిధులు పనిచేయాలని, ప్రజలు ముఖ్యం ప్రజా ప్రయోజనాలే ప్రధానంగా పేదోడి సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు తదితర అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. ప్రతి కౌన్సిలర్ తన డివిజన్‌లో నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కరించేదుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో నిరంతరం అందుబాటులో ఉండి వారి విశ్వాసాన్ని చూరగొనాలని, ప్రజా ప్రయోజనాలే ప్రతి ప్రజాప్రతినిధి ప్రధాన ధ్యేయంగా ఉండాలని అన్నారు. స్థానికంగా పరిష్కరించలేని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం తరఫున తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. మొదటి విడతలో రూ.100 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అనంతరం రెండో విడతలో మరో రూ.100 కోట్లు కేటాయించి మిగిలిన మౌలిక వసతుల పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో స్మశాన వాటికల నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు తగిన స్థలాలను గుర్తించాలని సూచించారు. స్థలాలు అందుబాటులోకి వచ్చిన వెంటనే అత్యాధునిక వసతులతో స్మశాన వాటికలను నిర్మిస్తామని చెప్పారు. అలాగే ప్రజల సౌకర్యార్థం అవసరమైన ప్రాంతాల్లో ఆధునిక బస్సు షెల్టర్లను కూడా నిర్మించనున్నట్లు వెల్లడించారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ సర్వే పూర్తయిన అనంతరం ప్రభుత్వ భూములను గుర్తించి, అర్హులైన నిరుపేద కుటుంబాలకుఇళ్ల స్థలాలను పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పారదర్శక పాలనకు ప్రజాప్రతినిధులు సహకరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పట్టణాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.



## ఘనంగా ఆషాడ మాస బోనాల జాతర

**అట్టహాసంగా అమ్మవారి రథోత్సవం ఆకట్టుకున్న శివసత్తుల విన్యాసాలు కళాకారుల విచిత్ర వేషధారణలు**

**కొత్తగూడెం, జూలై 31 ప్రభాతవార్త**

కార్పొరేషన్ పరిధిలోని బూడి దగడ్డ బస్తీలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆషాడ మాస బోనాల జాతర మహోత్సవాల సందర్భంగా శనివారం అమ్మవారి రథోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన డప్పు, డోలు కళాకారుల మేళా తాళాలు,స్థానిక శివసత్తుల పూనకాలు, విచిత్ర వేషధారణలతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో కళా కారులు తమ కళా ప్రదర్శనలు నిర్వహించారు. డప్పు డోలు మంగళ వాయిద్యాలతో, శివసత్తుల విన్యాసాలు కళాకారుల విచిత్ర వేషధారణలతో కళాబృందాలతో అమ్మవారి రథోత్సవాన్ని పట్టణంలో అత్యంత వైభవంగా శోభాయ మానంగా నిర్వహించారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ , కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు, మహిళా భక్తులు రథాన్ని లాగి తమ భక్తిని చాటుకున్నారు. ఆదివారం రోజు ప్రధానంగా అమ్మవారికి బోనాలు సమర్పణ, చండీహోమం నిర్వహణ చటం జరుగుతుందని, ఆనాడు వేలాదిమంది భక్తులకు నారాయణ సేవ అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## ఆగస్టు 3 లోపు ప్రతి ఓటరు గణన ఫారాన్ని సమర్పించాలి

**రాజకీయ పార్టీలు సహకరించాలి**

**-జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్**

**-గణన ఫారాలు సమర్పించని వారి పేర్లు ముసాయిదా ఓటర్ జాబితా నుంచి తొలగించబడే అవకాశం. -బూత్ స్థాయి ఏజెంట్లు క్షేత్రస్థాయిలో బూతు స్థాయి అధికారులకు సహకరించాలి**

**ప్రభాతవార్త కలెక్టరేట్ జూలై 31:**

ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి ఓటరు జనన ఫారాన్ని ఆగస్టు 3 లోపు తప్పనిసరిగా సమర్పించేలా రాజకీయ పార్టీలు చెరుకుగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఏస్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజాతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఏస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఏస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతుందని, 31,967, మంది మృతి చెందిన ఓటర్లు, 10,060, డబల్ ఎంట్రీలు 94 వేలమంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లుగా గుర్తించినట్లు చెప్పారు. ఇంకా సుమారు 31 వేల మంది ఓటర్లు స్పందించడం లేదని వీరిలో అధిక సంఖ్యలో ఖమ్మం నగరానికి చెందినవారు ఉన్నారని



తెలిపారు.గణన ఫారాన్ని గురించి ఇవ్వని పక్షంలో సంబంధిత ఓటర్లకు పేర్లు ముసాయిదా వాటర్ జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఒకవేళ పేరు ముసాయిదా జాబితాలో లేకపోతే అనంతరం అవసరమైన ధృవ త్రాలతో ఫారం 6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నమోదు అధికారులు రాజకీయ పార్టీలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తు న్నారని, రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకర్తలు, మద్దతు దారులను చైతన్యపరిచి గడువులోగా గణన ఫారాలు సమర్పించేలా చూడాలని కోరారు. శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు ఆయా ప్రాంతాల్లో ఓటరుగా నమోదు అయ్యారా లేదా అనే విషయాన్ని కూడా రాజకీయ పార్టీలు తమ స్థాయిలో నిర్ధారించాలని సూచించారు. జిల్లాలో సుమారు 10లక్షల గణన ఫారాలో 42 వేల మంది ఓటర్లు మ్యాపింగ్ పూర్తి కాలేదని, వారికి భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించేందుకు నోటీసులు జారీ చేయను న్నట్లు తెలిపారు. ధ్రువీకరణ పత్రం అవసరమైన వారు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకుంటే జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 1,460 పోలింగ్ కేంద్రాల్లో, 677 కేంద్రాల్లో 100 శాతం గణన ఫారాలు డిజిటలైజేషన్ పూర్తయిందని, మరో 54 కేంద్రాల్లో 95 శాతం, 158 కేంద్రాల్లో 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో కూడా 100 శాతం డిజిటలైజేషన్ పూర్తిచేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. బూతు స్థాయి ఏజెంట్లు (బిఎల్ఏ లు) క్షేత్రస్థాయిలో బూతు స్థాయి అధికారులకు (బిఎల్వో లు) సహకరించి ప్రతి ఓటర్ సరైన వివరాలతో గణన ఫారం సమర్పించేలా చూడాలని సూచించారు. ఆగస్టు 3 గణన ఫారాల సమర్పణకు చివరి తేదీ అని ఆగస్టు 10న ముసాయిదా ఓటర్ జాబితా సమర్పిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 9 వరకు క్లైమ్ లు అభ్యంతరాలు స్వీకరించి,అక్టోబర్ 8 నాటికి వాటిని పరిష్కరించి, అక్టోబర్ 12, 2026న తుది ఓటర్ జాబితాలో ప్రచురిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, అసిస్టెంట్ ట్రైనింగ్ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్వో సిహెచ్ రామ్మూర్తి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి టీ. సౌజన్య, బిఆర్ఎస్ ప్రతినిధులు రమేష్, వేణు గోపాల్, వెంకట్రావు, బిజెపి ప్రతినిధి రాజేష్, టిడిపి ప్రతినిధి కృష్ణ ప్రసాద్, బీఎస్పీ ప్రతినిధి రామయ్య, ఆ ప్రతినిధి సుబ్బారావు అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్,జూలై 31 (ప్రభాతవార్త):**



ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ పూలమాలలు, శాలు వలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో బాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలందించారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు.ఉద్యోగ విరమణ పొందినవారు సయ్యద్ అమీర్ అలీ, ఎస్సై వి.హనుమంతరావు, ఏఎస్ఐజి. చిన్నప్ప, ఏఎస్ఐ టి.ప్రసాదరావు, ఎఎస్ఐ ఎన్. జయబాబు, ఏఎస్ఐ కె.దాతు రామ్, హెచ్‌సి జె.జానయ్య, హెచ్‌సి యండి.అబ్దుల్ ఘనీ పాషా, హెచ్‌సి పి. శ్రీనివాస్‌రావు (హోంగార్డ్). కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం,ఏఆర్ ఏసీపీ సుశీల్‌సింగ్, ఆర్ఐలు కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, హోంగార్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు బంక శ్రీను,జాతీయ ఉపాధ్యక్షులు సిసి 21 ఈ. వెంకటేశ్వర్లు, సంక్షేమ సంఘం సీనియర్ అడ్వైజర్ డి.రమేష్ పాల్గొన్నారు.




# ప్రమాద హెచ్చరికకు గోదావరి..

**-అప్రమత్తంగా ఉండండి**
**గోదావరి ఉధృతి పెరుగుతోంది..**
**-ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**-రాత్రికి 53 అడుగులు చేరువలో మూడో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరే అవకాశం: సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**

**భద్రాచలం, జూలై 31:**

గోదావరి నదిలో వరద ఉధృతి క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సూచించారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (దిజూది)



సమాచారం ప్రకారం శుక్రవారం రాత్రికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 53 అడుగులు దాటి మూడో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరే అవకాశం ఉందని తెలిపారు. శుక్రవారం భద్రాచలం గోదావరి కరకట్ట ప్రాంతాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్, సంబంధిత తహసీల్దార్లతో ముంపునకు గురయ్యే గ్రామాల పరిస్థితిని సమీక్షి ంచారు. అనంతరం ప్రజలకు పలు జాగ్రత్తలు సూచించారు. వరదల సమయంలో చేపలు పట్టడం, నదిలో స్నానాలు చేయడం, ఈత కొట్టడం, సెల్ఫీలు లేదా ఫొటోలు తీసేందుకు నదీ తీరాలు, రేవులు, వాగులు, చెరువులు, కుంటలు, లోతట్టు ప్రాంతాలకు వెళ్లొద్దని హెచ్చరించారు. అలాంటి సాహసాలు ప్రాణాపాయానికి దారితీసే అవకాశం ఉందన్నారు. అత్యవసరం కాని ప్రయాణాలు పూర్తిగా మానుకోవాలని, వీలైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని సూచించారు. ముంపు ప్రాంతాల ప్రజలు స్థానిక తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అసురక్షి తంగా ప్రకటించిన ప్రాంతాలు, బ్యారికేడ్లు ఏర్పాటు చేసిన రహదారులు, వంతెనలు, కాజ్‌వేలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదని స్పష్టం చేశారు. వరదలకు సంబంధించిన అత్యవసర సమాచారం లేదా సహాయం కోసం భద్రాచలం వరద నియంత్రణ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 08743232444 ను సంప్రదించాలని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సూచించారు

# పట్టుదలే విజయానికి పునాది

**-గిరిజన విద్యార్థినుల విజయాలతో ఐటీడీఏకు గర్వకారణం**
**-విద్యార్థినులను అభినందించిన ఐటీడీఏ పీవో బి. రాహుల్**

**భద్రాచలం, జూలై 31 (ప్రభాత వార్త):**



గిరిజన విద్యార్థినులు పట్టుదలతో చదివి ఉన్నత ర్యాంకులు సాధించడం ఎంతో గర్వకారణమని, లక్ష్యాన్ని చేరుకునే వరకు నిరంతర కృషితో ముందుకు సాగాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. శుక్రవారం భద్రాచలంలోని తన ఛాంబర్‌లో గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల, కొత్తగూడెంకు చెందిన ఉన్నత విద్యలో విశేష విజయాలు సాధించిన విద్యార్థినులను ఆయన ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు ఎన్ఐటీ వరంగల్‌లో, ఇద్దరు విద్యార్థినులు ఎన్ఐటీ నాగ్‌పూర్‌లో ప్రవేశాలు పొందడం గిరిజన విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమన్నారు. అలాగే ఎన్‌సీసీ సెంట్రల్ యూనివర్సిటీల్లోనూ విద్యార్థినులు సీట్లు సాధించడం, ఏక్ భారత్–శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో కళాశాలకు చెందిన ఓ విద్యార్థిని గవర్నర్ చేత ప్రశంసలు అందుకోవడం విశేషమని పేర్కొన్నారు. బీపీఈడీ ప్రవేశాల్లో పలువురు విద్యార్థినులు 100లోపు ర్యాంకులు సాధించారని, రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో హర్షిత బంగారు పతకం, నందిని రజత పతకం, దివ్య మాధవి కాంస్య పతకాలు సాధించి కళాశాలకు కీర్తి తీసుకొచ్చారని కొనియాడారు. సాధించిన విజయాలతోనే ఆగిపోకుండా, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకొని కళాశాల, గ్రామం, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీఓ గురుకులం అరుణ కుమారి, కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారుపుసుగుప్ప రోడ్డులో భారీ వాహనాల రాకపోకలపై నిషేధంసీఐ రాజు వర్మ చర్ల, జులై 31,( ప్రభాతవార్త ) చర్ల మండల పరిధిలోని పుసుగుప్పకు వెళ్లే రహదారిలో రోటెంత వాగు సమీపంలో ఇటీవల నూతనంగా నిర్మించిన బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు మూడురోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న కారణంగా ఈ రహదారిపై రాకపోకలు సాగించే వాహనదారుల భద్రత దృష్ట్యా భారీ వాహనాల రాకపోకలను నిషేదిస్తున్నట్లు సిఐ రాజువర్మ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున ఈ మార్గంలో ప్రయాణించే గ్రామస్తులు మరియు ఇతర ప్రయాణికులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆంక్షలు ఉల్లంగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఊరేగింపుగా శ్రీరామ హృదయ కలశం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

శ్రీ చిన్న జీయర్ స్వామి సంకల్పించిన శ్రీరామ హృదయ కలశం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీ ఆత్మా రామ చంద్ర స్వామి వారి దేవాలయానికి చేరింది శుక్రవారం కలశాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకుని వెళ్లి పూజలు నిర్వహించారు గ్రామంలో అనేకమంది భక్తులు కలశాన్ని దర్శించుకుని కలశాన్ని తాకి ప్రత్యేక పూజలు నిర్వహించారు వచ్చే దీపావళి రోజున శ్రీ చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారికి కలశంతో అభిషేకాలు నిర్వహిస్తారు అనంతరం శ్రీరామ హృదయ




కలశం చిన్న బండి రేవు గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి చేరుకుంది ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు రుక్మిణి కమలాదేవి కృష్ణవేణి లావణ్య శాంత దుర్గ తదితర భక్తులు పాల్గొన్నారు

# దుమ్ముగూడెంలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి.

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త:**



దుమ్ముగూడెం మండలం మొలకపాడు గ్రామం వద్ద ఉన్న దుమ్ముగూడెం పిహెచ్‌సిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలంటూ దుమ్ముగూడెం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, టిపిసిసి మీడియా కమ్యూనికేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రికి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి ఈ వినతి పత్రాన్ని సమర్పించారు. దుమ్ముగూడెం మండలంలో కిడ్నీ బాధితుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని డయాలసిస్ కేంద్రం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆర్థికంగా నష్టపోతున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లాడు. దీంతో స్పందించిన మంత్రి రాజనర్సింహ డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. దేవ అందించిన వినతిపత్రాన్ని తెలంగాణ సెక్రటేరియట్ వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు పంపించారు.

# పుసుగుప్ప రోడ్డులో భారీ వాహనాల రాకపోకలపై నిషేధం

**చర్ల, జులై 31,( ప్రభాతవార్త):**




చర్ల మండల పరిధిలోని పుసుగుప్పకు వెళ్లే రహదారిలో రోటెంత వాగు సమీపంలో ఇటీవల నూతనంగా నిర్మించిన బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు మూడురోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న కారణంగా ఈ రహదారిపై రాకపోకలు సాగించే వాహన దారుల భద్రత దృష్ట్యా భారీ వాహనాల రాకపోకలను నిషేదిస్తున్నట్లు సిఐ రాజువర్మ శుక్రవారం తెలిపారు. కావున ఈ మార్గంలో ప్రయాణించే గ్రామస్తులు మరియు ఇతర ప్రయాణికులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆంక్షలు ఉల్లంగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

ఆగస్టు 9వ తేదీ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ప్రతి ఒక్క ఆదివాసి ఘనంగా నిర్వహించుకోవాలని ఏవి ఎస్పి జిల్లా అధ్యక్షుడు సోంది మల్లు దొర పిలుపునిచ్చారు లక్ష్మీ ్మనగరంలోని ఆదివాసి నాయకులతో కలిసి శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి గ్రామంలో ఆదివాసి జండాలను ఎగురవేసి ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలతో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు భద్రాచలం ఐటిడిఏ వద్ద ఆదివాసీల ఐక్యతను చాటి చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వరుస ముద్దరాజు ఆదివాసి నాయకులు అపక రాజేష్ ఏవీఎస్పీ నాయకులు సొందె వెంకటరాముడు సోందె లోకేష్ తెల్లం రవి జగడి మోహన్ వరస సర్వేష్ నాయకులు పాల్గొన్నారు

# నేడు అంబేద్కర్ మనవడు ఖమ్మం రాక

**వెలుగుమట్ల ఇండ్లు కూల్చివేతకు నిరసనగా నేడు ఖమ్మంలో ర్యాలీ**

**అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన**

**విలేఖరుల సమావేశంలో బీసీ ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకండి రాంబాబు**



ఖమ్మం జూలై 31(ప్రభాత వార్త):

వెలుగుమట్ల లో నిరుపేదల ఇండ్లు కూల్చివేతకు నిరసనగా నేడు ఖమ్మంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకండి రాంబాబు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వెలుగుమట్ల పేద ప్రజల ఇల్లు కూల్చడం దుర్మార్గపు చర్యను ఖండిస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ విశారదన్ మహరాజ్ నేతృత్వంలో మహా ధర్నా అమర నిరాహార దీక్షల ఫలితంగా వెలుగుమట్లలోనే ప్రభుత్వం 311 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం మిగతా 500 మందికి ఆయా కారణాల చేత వారికి ఇవ్వకపోవడం దారుణం అని ఉన్నారు. మిగిలిన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సుదీర్ఘ పోరాట ఫలితంగా వారికి కూడా ఇస్తామని ముందుకు రావడంమే కానీ వెలుగుమటలు కాకుండా వేరే ప్రాంతంలో ఇవ్వటాన్ని నిరసిస్తూ వెలుగుమట్లలోనే వారికి కూడా ఇల్లు ఇవ్వాలని ఆగస్టు ఒకటి మధ్యాహ్నం 12 గంటలకు జడ్పీ సెంటర్ వరకు వెలుగుమట్ల బాధితులతో భారీ నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యల వల్ల గుడిసె వాసులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. నేడు ఖమ్మంలో జరిగే నిరసన ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్, మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలిపారు. ప్రజాతంత్ర అభ్యుదయ మానవతావాదులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. బాధితురాలు సుమలత మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే వెలుగుమట్లలో ఇల్లు ప్రకటించకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కేతవరపు కృష్ణారావు , వెలుగుమట్ల బాధితులు వట్టే ఉదయ్, ఎండీ అమిత్, మట్ట నవ్య, మోనిక, పోలూరి రాము, శివరాత్రి కృష్ణ, బుజ్జి నరసింహారావు, హసీనా, డి. రాము, వేముల కోటేశ్వరరావు, ఖదీర్ పాషా తదిరులు పాల్గొన్నారు...




## పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం అర్బన్, జులై 31(ప్రభాత వార్త )



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం నర్సంపేటలోని ఆయన నివాసానికి వెళ్లి పెద్ది సుదర్శన్ రెడ్డి పార్థివదేహానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజలకు అంకితభావంతో సేవలందించిన నాయకుడని బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి, నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గత శాసనసభలో తాము కలిసి పనిచేశామని మాజీ మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. పెద్ది ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రాణం పోసిన డాక్టర్ ఏ. మోహన్



ఖమ్మం వైద్య విభాగం,జులై 31(ప్రభాత వార్త)

తీవ్రమైన కడుపు నొప్పితో బాధ పడుతున్న వ్యక్తికి ప్రాణం పోశారు మాస్టర్ అఫ్ సర్జన్ డాక్టర్ ఏ.మోహన్. ఖమ్మం నగరంలోని స్థానిక 40వ డివిజన్ లో నివాసం ఉంటున్న ఆవాజ్ వన్ టౌన్ మైనారిటీ నాయకులు షేక్. సాహెబ్ హుస్సేన్ అనే యువకుడు ని ఖమ్మంలోని సాయి మారుతి హాస్పిటల్ కి వారి బంధువులు తీసుకొని రావడంతో వెంటనే సాయి మారుతి హాస్పిటల్ మేనేజ్మెంట్ రఫీ రిసీవ్ చేసుకొని సాహెబ్ హుస్సేన్ గురించి వైద్యులు మోహన్ తో మాట్లాడి వెంటనే ఆపరేషన్ చేసి ప్రాణం కాపాడారు. తమ బిడ్డను కాపాడిన డాక్టర్ మోహన్ కు సకాలంలో స్పందిచిన వారి మెనేజ్మెంట్ రఫీ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు..వారిలో సిపిఎం పార్టీ వన్ టౌన్ సెక్రటరీ షేక్. నాగుల్ మీరా, టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నగర అధ్యక్షుడు శంషుద్దీన్, మైనార్టీ నాయకులు షేక్ సోనీ , షేక్. ఖాసిం, షేక్ .సోహెల్ , షేక్ .మస్తాన్, షేక్. ఆఫీస్ ,గౌసియా , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా పాఠశాలలో ఎన్నికల సంబరాలు

ఖమ్మం విద్యా విభాగం జూలై 31, ప్రభాత వార్త:




ఖమ్మం రుద్రమ్మ కోట లోని శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా పాఠశాలలో ఇటీవల విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు . ఈసందర్భంగా ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన. ఆరోగ్య హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ సుమంత్ మోపర్తి మాట్లాడుతూ... పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులలో నాయకత్వాన్ని ప్రోత్సహించడం ఎంతో శుభపరిణామమని నేటి విద్యార్థులే రేపటి తరానికి వారసులని అన్నారు. పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ...పాఠశాల స్థాపించిన నాటినుండి విద్యార్థులలో ఎన్నికల వాతావరణం నాయకత్వ లక్షణాలను ప్రోత్సహిస్తున్నామని ఇలాంటి కార్యక్రమాలను ఎన్నో నిర్వహించడం శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా కు పరిపాటని తెలియజేశారు .పాఠశాల డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ నాయకత్వం అంటే బాధ్యత ,క్రమశిక్షణ, సేవా భావం అని పేర్కొన్నారు అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయిని డాక్టర్ జయసుధ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం విలువలు గౌరవించి గెలుపోటములను సమానంగా చూడాలని విద్యార్థులకు సూచించారు పాఠశాల ఏజీఎం శ్రీ చేతన్ మాధుర్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి పాఠశాల లక్ష్యమని అలాంటి వాటికోసం తాము కట్టుబడి ఉంటామని వాటిలో భాగంగానే ఈ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ , ఉపాధ్యాయ బృందం సాంకేతిక బృందం తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.



# వెలుగుమట్లను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం

**హౌసింగ్ పీడీ శ్రీనివాస్**

**301 మంది నిరుపేదలకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా కొనసాగింపు**

**10 కోట్లతో అన్ని మౌలిక వసతులు కల్పన**

ప్రభాతవార్త కలెక్టరేట్ జులై 31.



ఖమ్మం నగరంలోని వెలుగు మట్లను అన్ని వసతులతో కూడిన ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దించుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని హౌసింగ్ పి డి భూక్య శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపారు. వేలుగు మట్లలో అర్హులైన 31 మంది నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలను మంజూరు చేయడంతో పాటు, 31 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టినట్టు తెలిపారు. ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేసింది అన్నారు. వేలుగు మట్లలో గుడిసెలు వేసుకొని ఉన్న వారిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సొంత స్థలాలు కలిగిన 101 మందికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసినట్లు, ఆయా ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను జరుగుతున్నట్టు తెలిపారు. వేలుగు మట్లను గుడిసెలు వేసుకుని ఉన్నామని 8,000 మంది దరఖాస్తులు చేసుకోగా, అట్టి దరఖాస్తుల సమగ్ర విచారణ చేపట్టి, అర్హులకు ఇండ్లు మంజూరుకు తగిన చర్యలు తీసుకున్నట్లు హౌసింగ్ పీడీ అన్నారు. ఇళ్ల నిర్మాణం మరింత వేగవంతంగా పూర్తి అయ్యేలా స్వయం సహాయక సంఘాలు (ఎస్ హెచ జి లు ) ద్వారా 124 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయలు చొప్పున రుణాలు మంజూరు చేసినట్టు తెలిపారు. దీంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని వేగం గా పూర్తి చేసుకునే అవకాశం కలుగుతుంది అన్నారు. వెలుగుమట్ల కాలనీ ని ఆదర్శ కాలనీగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం 10 కోట్ల రూపాయలతో వ్యయంతో మౌలిక సదుపాయాలు పనులు చేపట్టిందన్నారు. కాలనీలో అంతర్గత సిసి రహదారులు, విద్యుత్ కనెక్షన్లు, త్రాగునీటి సౌకర్యం, ప్రహరీ గోడ, పార్కు, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్, అంగనవాడి కేంద్రం, వీధి దీపాలు, ప్రాథమిక పాఠశాల, తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్టు తెలియజేశారు. ఇళ్ల నిర్మాణ పనులు మౌలిక వసతుల అభివృద్ధి పనులు శరవేయంగా కొనసాగుతున్నాయని అన్ని పనులను పూర్తి చేసి 2026 డిసెంబర్ 9న వెలుగు మట్లలో ఆదర్శ కాలనీ ప్రారంభించడమే ప్రభుత్వ లక్ష్యమని హౌసింగ్ పీడీ శ్రీనివాస్ ఒక ప్రకటన తెలియజేశారు.




## పదవీ విరమణ పొందిన జీఎంలకు సన్మానం

**కొత్తగూడెం, జూలై 31 ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్లో సుమారు 36 సంవత్సరాలపాటు పని చేసి ప్రస్తుతము జిఎం(పర్సనల్) ఐఆర్ !! పిఎం గా పనిచేస్తూ శుక్రవారం పదవీ విరమణ పొందిన జనరల్ మేనేజర్(పర్సనల్) ఐఆర్ !! పిఎం కవితా నాయుడు, పర్సనల్ డిపార్ట్మెంట్ లో 37 సంవత్సరాల పాటు పని చేస్తూ పదవీ విరమణ పొందిన డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావులను ఘనంగా సన్మానించారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ !! సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ !! ఆర్సి ఏజే ఎం మురళీధర రావు, వెల్ఫేర్, ఏఈపిఏటిబి సెల్, ఆర్సి, ఐఆర్!!పిఎం, ఈఈ సెల్, ఎస్ఏపి హెచ్ఆర్/ఈఆర్పి, కమ్యూనికేషన్, స్పోర్ట్స్, సిపిఆర్ఎంఎస్, విభాగాల ఏజిఎం(పర్సనల్), డిజిఎం(పర్సనల్) లు, పర్సనల్ మేనేజర్లు, డివై.పిఎం లు, సీనియర్ పిఓ లు, ఇతర అధికారులు, పర్సనల్ డిపార్ట్మెంట్ల సిబ్బంది సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో పూల మాలలతో, శాలువాలతో, జ్ఞాపికలతో ఘనముగా సన్మానించారు.



ఏజిఎం (పర్సనల్) లు జి.రాజేంద్ర ప్రసాద్, కే. అజయ్ కుమార్, పి.అరవింద రావు, డిజిఎం(పర్సనల్) లు బి.శివకేశవరావు, ముకుంద సత్యనారాయణ, పి.వేణుగోపాలరావు, వైవిఎల్ వరప్రసాద్, వై.ప్రభాకరరావు, బి.రాజగోపాల్, డివై.పిఎంలు, పర్సనల్ మేనేజర్లు, డిపార్ట్మెంట్ అధికారులు, పర్సనల్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులు ఘన సన్మానించి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, జూలై 31 ప్రభాతవార్త:**

పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం పాటు నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా 37 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో సేవలందించిన ఏఎస్ఐ గంట ప్రసాద్ రావు, అలాగే 36 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఓంకారం శ్రీముఖ రాజు పదవీ విరమణ పొందారు. వీరికి జిల్లా ఎస్పీ శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారులు తమ పోలీసు సేవా అనుభవాలను పంచుకున్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షి ంచారు. వ్యాయామం, యోగా, ధ్యానం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం నుంచి రావాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలు సకాలంలో అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య నాయక్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్బి2 ఇన్స్పెక్టర్ ఇ. శ్రీనివాస్, ఆర్ఐ కృష్ణారావు, పోలీసు అధికారుల సంఘం సభ్యులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# బాపన కుంట చెరువు మాయం...

**నీటిపారుదల, రెవెన్యూ శాఖల మౌనం వెనుక మర్మమేంటి..?**

**అక్రమార్కులకు ఆదాయం..**

**రైతాంగానికి శరాఘాతం**

**సుజాతనగర్ జూలై 31 ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో ప్రభుత్వ భూములు, నీటి వనరుల సంరక్షణ అధికారుల నిరక్ష ్యం వల్ల ప్రశ్నార్థకంగా మారింది. నాడు చాలా ఎకరాలకు సాగునీరు అందించి, భూగర్భ జలాలను పెంపొందించిన చారిత్రక బాపన చెరువు కుంట నేడు ఆనవాళ్లు కూడా లేకుండా మాయమైపోతోంది. కళ్లెదుటే అక్రమార్కులు కుంటను పూడ్చేస్తూ, కబ్జాలకు పాల్పడుతున్నా సంబంధిత శాఖల అధికారులు మాత్రం రాతి బొమ్మల్లా వ్యవహరిస్తుండడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంటిముందే కరిగిపోతున్న కుంట, ఒకప్పుడు జలకళతో విరాజిల్లిన ఈ కుంటపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అక్రమార్కుల కన్ను పడింది. రాత్రికి రాత్రే భారీ యంత్రాలతో (రిదితీలు) మట్టిని తోలి, కుంట రూపురేఖలను మార్చేస్తున్నారు. సహజసిద్ధమైన నీటి ప్రవాహ మార్గాలను మూసివేస్తూ, కుంట విస్తీర్ణాన్ని కుదించి ప్లాట్లుగా మార్చేందుకు ముమ్మర యత్నాలు చేస్తున్నారు. అక్రమార్కులకు ఎలాంటి భయం లేకుండా బహిరంగంగానే ఈ ఆక్రమణల పర్వం సాగుతోంది. ఇరిగేషన్ శాఖకు పట్టదు.. రెవెన్యూ శాఖ చూడదు!.. బాపన చెరువు కుంట ఆక్రమణకు గురవుతోందని స్థానిక రైతులు, ప్రజలు మొరపెట్టుకుంటున్నా ప్రభుత్వ యంత్రాంగంలో చలనం కరువైంది ఇరిగేషన్ శాఖ వైఫల్యం కళ్ళముందే కనబడుతుంది. నీటి వనరుల పరిరక్షణ తమ ప్రాథమిక బాధ్యత అయినప్పటికీ, ఇరిగేషన్ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఆక్రమణల స్థలాన్ని కనీసం క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కూడా వారు ఇష్టపడకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. రెవెన్యూ శాఖ ఉదాసీనత అక్రమార్కులకు కలిసొచ్చే అంశంగా కనబడుతుంది. భూముల వివరాలు, సర్వే నంబర్లు, విస్తీర్ణ లెక్కలు అన్నీ రెవెన్యూ అధికారుల వద్దే ఉన్నప్పటికీ, ఈ అక్రమ కబ్జాలపై స్పందించకపోవడం గమనార్హం. ఫిర్యాదులు అందినా కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం అక్రమార్కులకు మరింత తోడ్పాటుగా మారింది. రెండు ప్రధాన శాఖల మధ్య సమన్వయ లోపం, అధికారుల ఉదాసీనతను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు తమ కోరలు చాస్తున్నారు. కుప్పకూలుతున్న భూగర్భ జలాలు ఈ కుంట మాయమవడం వల్ల చుట్టుపక్కల వ్యవసాయం చేసే రైతులకు తీరని అన్యాయం జరుగుతోంది. వర్షపు నీరు నిల్వ ఉండే మార్గం లేకపోవడంతో ప్రాంతంలో భూగర్భ జలాలు పాతాళానికి పడిపోతున్నాయి.




ఒకప్పుడు సమృద్ధిగా నీరందించిన బావులు, బోర్లు ఎండిపోతున్నాయి. వర్షాకాలంలో నీరు బయటకు వెళ్లే మార్గం లేక సమీప పొలాలు మునిగిపోయే ప్రమాదం కూడా పొంచి ఉంది. ప్రకృతి ప్రసాదించిన నీటి మూలాలు ఇలా కంటిముందే కనుమరుగవుతుంటే పాలకులు, ఉన్నతాధికారులు సైలెంట్‌గా ఉండటం తీవ్ర విచారకరం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని బాపన చెరువు కుంట సరిహద్దులను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి వెంటనే పక్కాగా గుర్తించాలి. అక్రమంగా తోలిన మట్టిని తొలగించి, కుంటను పూర్వ స్థితికి తీసుకురావాలి స్థానిక రైతులు కోరుకుంటున్నారు. అధికారులు ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి చర్యలు తీసుకోకపోతే, బాపన చెరువు కుంట పరిరక్షణ కోసం సుజాతనగర్ మండల ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన బాట పడతామని స్థానిక రైతాంగం హెచ్చరిస్తోంది.

**సుజాతనగర్ తాసిల్దార్ వివరణ..** బాపన కుంట చెరువు విషయమే తాసిల్దార్ ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ బాపన కుంట చెరువు విషయం తమ పరిశీలనలో ఉందని అయితే సర్వేయర్ కు అదనపు బాధ్యతలు కేటాయించడం వల్ల అందుబాటులో లేదని అందుబాటులోకి రాగానే సర్వే చేయించి చెరువు యొక్క హద్దులు నిర్ణయిస్తామని తెలిపారు. నోటిఫైడ్ ట్యాంక్ యొక్క వివరాలు నీటి పారుదల శాఖ వద్ద ఉంటాయని నోటిఫైడ్ ట్యాంక్ అయినట్లయితే దాని యొక్క రూపురేఖలు మార్చరాదని మార్చినట్లయితే తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఏజెన్సీ ప్రాంతాల వికాసానికి సమగ్ర కృషి

**మౌలిక వసతులు, రవాణా మెరుగుదపై ప్రత్యేక దృష్టి**

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

**లక్ష్మీ ్మదేవిపల్లి, జూలై 31 ప్రభాతవార్త:**



ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర వికాసానికి, మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. లక్ష్మీ ్మదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రపురం అనిశెట్టిపల్లి గ్రామాల మధ్య గల ముర్రేడు వాగుపై రూ.7.00 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రేగళ్ల ప్రాంతంలోని మున్యాతండా పెద్దతండా గ్రామాల మధ్య గంగమ్మగుడి వాగుపై రూ.1.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించబోయే మరో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామీణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, గ్రామాల మధ్య అనుసంధానాన్ని పెంచడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. వర్షాకాలంలో వాగులు ఉప్పొంగి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే మారుమూల గ్రామీణ, ఏజెన్సీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంతో పోరాడి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల సమీకరణలో ఎక్కడా రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఈ వంతెనల నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు సత్వర రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల్లో ఎంపిడివో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, ఎంపిడివో సుస్మిత, తహశీల్దార్ శిరీష, అధికారులు రఘురామయ్యా, శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దీటి లక్ష్మీ ్మపతి, రత్నకుమారి, సర్పంచులు అంజలి, పూర్ణ, హతిరామ్, వీరబాబు, దేవరగట్ల రాంబాబు, సపావట్ రవి, జర్పుల ఉపేందర్, గోవిందు, వెంకటనర్సయ్య, సత్యనారాయణ, ఎల్లావుల ఉపేందర్, బైకాని కృష్ణ, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.80 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**లక్ష్మీ ్మదేవిపల్లి, జూలై 31 ప్రభాతవార్త:**



రేగళ్ళ పెద్ద తండా-మునియా తండా ప్రధాన రహదారిపై రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేశారు. రేగళ్ళ పెద్ద తండా సర్పంచ్ లావుడ్య పూర్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. గిరిజన రైతులకు పట్టా హక్కులు, సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు, అంగన్‌వాడీ ప్రహరీ, డ్రైనేజీలు, బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు రేగళ్ల చెరువు-కరకవాగు రహదారి నాణ్యతపై విచారణ జరిపించాలని కోరారు. వినతిపత్రంలోని అంశాలను పరిశీలించి గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## రేగళ్ల పెద్ద తండా అభివృద్ధికి ఎమ్మెల్యే హామీ

**లక్ష్మీ ్మదేవిపల్లి, జూలై 31 ప్రభాతవార్త:** రేగళ్ల పెద్ద తండా గ్రామపంచాయతీ పరిధిలోని రేగళ్ల పెద్ద తండా-మునియా తండా ప్రధాన రహదారిపై రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేశారు. రేగళ్ల పెద్ద తండా సర్పంచ్ లావుడ్య పూర్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్య పూర్ణ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం గ్రామ సమగ్రాభివృద్ధికి సంబంధించిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.






## ప్రతిరోజు కనీసం 28 రేకుల బొగ్గు రవాణా చేయాలి

**అన్ని ఏరియాల సమీక్షలో సీఎండీ ఆదేశాలు**

**కొత్తగూడెం, జూలై 31 ప్రభాతవార్త**

రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర థర్మల్ విద్యుత్ కేంద్రాలకు నిరంతరాయంగా బొగ్గు సరఫరా చేసేందుకు సింగరేణి సంస్థ పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉందని సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి తెలిపారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు రోజుకు 28 నుంచి 32 రేకుల ద్వారా నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలని అన్ని ఏరియాల జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాల కారణంగా ఓపెన్‌కాస్ట్ గనుల ఉత్పత్తిపై కొంత ప్రభావం పడినా, ముందస్తు జాగ్రత్తలతో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను తప్పకుండా సాధించాలని సూచించారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇస్తూ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు 7580 శాతం బొగ్గును సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో వరద ముప్పును దృష్టిలో ఉంచుకుని, స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ సింగరేణి రెస్క్యూ బృందాలు, ఇతర విభాగాల అధికారులు వెంటనే సహాయక చర్యల్లో పాల్గొనేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు (పీఅండ్పీ), డైరెక్టర్ గౌతమ్ పోట్రు (పర్సనల్, ఫైనాన్స్), డైరెక్టర్ (ఈ!!ఎం) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జీఎం (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ విభాగాల జనరల్ మేనేజర్లు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

# శభాష్ రాజువర్మ

**గోదావరిలో చిక్కుకున్న 30 మందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు**

**తెప్పపై గోదావరి పాయదాటి సాయం**

**జేసీబీలపై కూలీలను దాటించారు**

**ప్రమాదం అని తెలిసిన సాయం చేయడంతో ప్రసంశలు**






**చర్ల, జులై 31,( ప్రభాతవార్త )**

గత మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో మండలంలోని మారుమూల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తు విధి నిర్వహన నిత్యం అప్రమత్తంగా ఉంటు రాత్రి పగలు కష్టపడుతున్నారు. సిఐ రాజు వర్మ ఎస్.ఐలు నర్సి రెడ్డి కేశవ్ లకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తు అంకిత భావంతో పనిచేస్తున్న ఆయనపై అనేక దఫాలుగా మండల ప్రజలతో శభాశ్ రాజువర్మ అనిపించుకున్నారు. అధిక వర్షాల కారణంగా మండలంలోని వద్దిపేట పూసుగుప్ప మద్యలో రోటెంతవాగుపై ఇటీవల నిర్మించిన వంతెన అప్రోచ్ రోడ్డు కొట్టుకుపొయింది. దీంతో ఆ ప్రదేశాన్ని పరిశీలించి ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసారు. ఇంతలో గోదావరి మద్యలో 30 మంది వరకు చిక్కుకున్నారని సమాచారం అందుకున్న ఆయన తహసీల్దారు శ్రీనివాసరావు ఎంపిడివో ఈదయ్య ఎస్.ఐ నర్సి రెడ్డి లతో వీరాపురం గ్రామంలోని గోదావరి ప్రాంతానికి చేరుకొని సహయ చర్యలకు పూనుకున్నారు. గోదావరిలో తెప్పపై ప్రమాదం అని తెలిసిన ప్రాణాలను సైతం పణంగా పెట్టి తెప్పపై కూర్చొని గోదావరి పాయను దాటుతున్న క్రమంలో తెప్ప మునిపొయే పరిస్ధితి నెలకొంది. ఏమాత్రం బయపడినా పెను ప్రమాదమే అయినా గోదావరి మద్యలో గల ఇసుక ర్యాంపులో చిక్కుకున్న వారిని ఒడ్డుకు చేర్చేందు ఎలాగైనా వెళ్లాలనే కృత నిచ్చయంలో ఆవలి చేరి అక్కడి వారిని ఇసుక ర్యాంపు నిర్వహనకు వచ్చిన జేసిబిలపై వారందరిని సురక్షంగా వడ్డుకు చేర్చి అందరి మన్ననలు పొందారు.

రాజువర్మ సిఐ గా బాద్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజలతో మమేకం అవుతూ ఆదివాసీ గ్రామాల ప్రజలకు అవసరమైన మోళిక వసతులు సమకూర్చుతూ చిన్నారుల విద్యాభివృద్ధికి పాఠశాల నిర్మాణాలు చేస్తు ఇక్కడ ప్రజల నుండే కాకుండా జిల్లా పోలీస్ బాస్ నుండి అనేక సందర్భాలలో శభాస్ రాజువర్మ అనిపించుకున్నారు. విధుల పట్ల అంకితభావం ప్రజలతో మమేకం అయ్యే తీరు ఇది కదా పోలీస్ అంటే ఇలా ఉండాలని ఈ ప్రాంత యువతకు ఆదర్శంగా నిలిచారు...



## ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**గోదావరి వరదల నేపథ్యంలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ ఏర్పాట్లపై అధికారులకు కీలక ఆదేశాలు**

**భద్రాచలం, జూలై 31( ప్రభాతవార్త )**

గోదావరి వరదల నేపథ్యంలో భద్రాచలంలోని శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం పరిసరాల్లో కొనసాగుతున్న ఆలయ నిర్మాణ పనులను ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, వరద పరిస్థితుల ప్రభావం, భద్రతా చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. గోదావరి నీటిమట్టం పెరుగుతున్న దృష్ట్యా నిర్మాణ పనుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ సామగ్రి, భారీ యంత్రాలు, విద్యుత్ పరికరాలను సురక్షి త ప్రాంతాలకు తరలించి భద్రంగా ఉంచాలని, వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. భద్రాచలానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, అత్యవసర మార్గాలను అందుబాటులో ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. రద్దీ ప్రాంతాల్లో పోలీసు బందోబస్తును మరింత పటిష్ఠం చేయడంతో పాటు నిర్మాణ పనుల వల్ల వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. వరద పరిస్థితుల కారణంగా అమలు చేసే ట్రాఫిక్ మళ్లింపు చర్యలపై ప్రజలకు ముందస్తుగా సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భక్తులు, స్థానిక ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని, ఆలయ అధికారులు, పోలీసు శాఖ, ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీఐ నాగరాజు, ఆలయ అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవికి కాదు... వ్యక్తిత్వానికే గౌరవం!

**31 ఏళ్ల సేవకు సెల్యూట్... రెవెన్యూకు రవీంద్రనాథ్ వీడ్కోలు!**

**నిజాయితీకి నిలువెత్తు చిరునామా... నేడు పదవీ విరమణ!**

**అధికారిగా ఆదర్శం... మనిషిగా మరింత గొప్పవారు!**

**సేవ ముగిసినా... స్ఫూర్తి చిరస్థాయి!**

**ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన అధికారి!**

**కర్తవ్యమే కిరీటం... ప్రజాసేవే పరమావధి!**

**పదవి ముగిసింది... గౌరవం కాదు!**

**రెవెన్యూ శాఖ గర్వించదగ్గ సేవా ప్రస్థానం!**

**ఒక అధికారి రిటైర్... ఒక విలువైన యుగం ముగిసింది!**

**పదవికి కాదు... వ్యక్తిత్వానికే గౌరవం!**

**31 ఏళ్ల ప్రజాసేవకు సెల్యూట్... సెలెక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మల్లాది వెంకట రవీంద్రనాథ్‌కు ఘన వీడ్కోలు**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ప్రభాతవార్త :**

ఉద్యోగం అనేది జీవనోపాధి మాత్రమే కాదు... సమాజానికి సేవ చేసే అవకాశమని తన మూడు దశాబ్దాలకుపైగా సాగిన సేవా ప్రస్థానంతో నిరూపించిన అధికారి మల్లాది వెంకట రవీంద్రనాథ్. ఎం.ఎస్సీ (వ్యవసాయ శాస్త్రం) విద్యార్హతతో 1995 బ్యాచ్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా ప్రభుత్వ సేవలో అడుగుపెట్టి, నేడు సెలెక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ హోదాలో పదవీ విరమణ చేయడం ఒక ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమే కాదు... విలువలతో నిండిన ఒక గొప్ప పరిపాలనా అధ్యాయానికి చిరస్మరణీయమైన మైలురాయి. రెవెన్యూ శాఖలో ఆయన ప్రయాణం అధికార హోదాలకే పరిమితం కాలేదు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ, న్యాయం–నిజాయితీ–నిబద్ధతలను పరిపాలనకు పునాదులుగా నిలబెట్టిన అధికారి అనే గుర్తింపును సంపాదించారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ సమయోచిత నిర్ణయాలు, మానవీయ దృక్పథం, చట్టబద్ధమైన పరిపాలనతో ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు. సహోద్యోగులకు ఆయన ఒక అధికారి మాత్రమే కాదు... స్నేహపూర్వక మార్గదర్శి. క్రమశిక్షణలో రాజీ పడకుండా, మానవీయ విలువలను ముందుంచి పనిచేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ప్రజల సమస్యల పరిష్కారంలో చూపిన చొరవ, కార్యదీక్ష, సేవా తపన అనేక మంది జీవితాల్లో సానుకూల మార్పులకు కారణమయ్యాయి. "రెవెన్యూ శాఖకు ఆయన అందించిన సేవలు యజ్ఞంలాంటివి. కష్టకాలంలో చూపిన నాయకత్వం చిరస్మరణీయం. యువ అధికారులకు ఆయన సేవా ప్రస్థానం ఒక పాఠ్యపుస్తకం. పదవి ఆయన వ్యక్తిత్వానికి అలంకారం కాలేదు... ఆయన వ్యక్తిత్వమే పదవికి గౌరవాన్ని తెచ్చిపెట్టింది" అని సహోద్యోగులు, ప్రజాప్రతినిధులు ప్రశంసిస్తున్నారు. పదవీ విరమణతో ప్రభుత్వ ఉద్యోగానికి ముగింపు పలికినా, ఆయన సంపాదించిన గౌరవం, ప్రజల అభిమానమే నిజమైన పదవి అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. నిష్పక్షపాత పరిపాలన, ప్రజాసేవ పట్ల అంకితభావం, విలువలతో కూడిన నాయకత్వం భావితరాల అధికారులకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలిచిపోతాయి. "మీ సేవలు ఒక అధ్యాయం కాదు... ఒక స్ఫూర్తి. మీ పదవీ విరమణ ఒక ముగింపు కాదు... గొప్ప వారసత్వానికి నాంది." ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన శ్రీ మల్లాది వెంకట రవీంద్రనాథ్ గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో, ఆనందాలతో, కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాల మధ్య సుఖశాంతులతో దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆకాంక్షిద్దాం.

# పరుగుల రారాజు ఈ "పిల్లి రాజు"..!

**మహారాష్ట్రలో ప్రపంచస్థాయి 100 కిలోమీటర్ల అల్ట్రా మారథాన్ విజయవంతంగా పూర్తి చేసిన తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ పిల్లి రాజు**

**అభినందించి సన్మానించిన తెలంగాణ స్పోర్ట్స్ ఐజి గజరావ్ భూపాల్**






**ఖమ్మం క్రైమ్, జులై 31 (ప్రభాతవార్త):**

తెలంగాణ పోలీస్ ఖమ్మం కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ పిల్లి రాజు మహారాష్ట్రలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఆరోగ్యవారి బరామతి-పుణే 100 కిలోమీటర్ల అల్ట్రా మారథాన్ను విజయవంతంగా పూర్తిచేశారు. ఈ పోటీ ఎయిమ్స్ మరియు వరల్డ్ అథ్లెటిక్స్ గుర్తింపు పొందిన కోర్స్ పై నిర్వహించబడే ప్రపంచస్థాయి రోడ్ అల్ట్రా మారథాన్ కావడం విశేషం. ఉదయం 4 గంటలకు చల్లని వాతావరణంలో ప్రారంభమైన ఈ పోటీలో తొలి 20 కిలోమీటర్లు సాఫీగా సాగాయి. అనంతరం సస్వాడ్ ఘాట్ ప్రాంతంలోని ఎత్తుపల్లాలు, కఠినమైన మార్గాన్ని అధిగమిస్తూ పిల్లి రాజు 50 కిలోమీటర్ల వద్దనున్న జేజూరి చేరుకున్నారు. తదుపరి ఉష్ణోగ్రత 35 డిగ్రీల సెల్సియస్ వరకు పెరగడంతో తీవ్ర ఎండ, అలసట, శారీరక శ్రమ మధ్య కూడా అసాధారణమైన మానసిక ధైర్యం, క్రమశిక్షణ, పట్టుదలను ప్రదర్శించి 13 గంటల 53 నిమిషాల 13 సెకన్లలో 100 కిలోమీటర్ల అల్ట్రా మారథాన్ను పూర్తి చేసి 14 గంటల కట్ ఆఫ్ సమయానికి ముందే విజయాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పిల్లి రాజు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, కఠోర శ్రమ, అంకితభావం ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చు. మన సంకల్పం బలంగా ఉంటే అసాధ్యం అనే మాట ఉండదు అన్నారు. పిల్లి రాజు ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 400కు పైగా హాఫ్ మారథాన్‌లు, ఫుల్ మారథాన్‌లు, అల్ట్రా మారథాన్‌లలో పాల్గొన్నారు. అంతేకాకుండా సుదూర ఈత పోటీల్లో కూడా పలు పతకాలు సాధించి తెలంగాణ పోలీస్‌శాఖకు, ఖమ్మం జిల్లాకు జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు తీసుకువస్తున్నారు. ఆయన విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బందిలో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచడంతోపాటు యువతకు ఆరోగ్యవంతమైన జీవనశైలి, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని ప్రేరణగా నిలుస్తున్నాయి. ఈ విజయానికి ప్రేరణగా నిలిచిన ఏసీపీ తిరుపతి రెడ్డికి పిల్లి రాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన భార్య శుభరాణి, జూనియర్ లెక్చరర్, అందించిన నిరంతర సహకారం, పోషకాహార మార్గదర్శకత్వం, ప్రోత్సాహం ఈ విజయంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. అదే విధంగా తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డా. గజరావ్ భూపాల్ ఐపీఎస్ పిల్లి రాజు సాధించిన 100 కిలోమీటర్ల అల్ట్రా మారథాన్ విజయాన్ని అభినందించారు. 100 కిలోమీటర్ల అల్ట్రా మారథాన్ పూర్తి చేయడం సాధారణ విషయం కాదు. దీనికి అపారమైన క్రమశిక్షణ, పట్టుదల, కఠోర శ్రమ అవసరం. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధిస్తూ తెలంగాణ పోలీస్ జెండాను దేశవ్యాప్తంగా రెపరెపలాడించాలి అని ఆయన ఆకాంక్షించారు. పిల్లి రాజు మాట్లాడుతూ, విజయానికి క్రమశిక్షణ, కఠోర శ్రమ, అంకితభావమే పునాది. లక్ష్యంపై నమ్మకం, నిరంతర సాధన ఉంటే ఏ శిఖరాన్నైనా అధిరోహించవచ్చు. నా ఈ విజయాన్ని తెలంగాణ పోలీస్‌శాఖకు అంకితం చేస్తున్నాను. యువత ఆరోగ్యాన్ని, ఫిట్‌నెస్‌ను జీవితంలో భాగం చేసుకోవాలని కోరుకుంటున్నాను అని అన్నారు.



## దేవస్థానం అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే తెల్లం సమీక్ష

**పుష్కరాలకు ముందే పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

**వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం కల్పించాలని సూచన**

**భద్రాచలం, జూలై 31(ప్రభాతవార్త)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విస్తా కాంప్లెక్స్, గోదావరి కరకట్ట డ్రైనేజీ స్లూయిస్‌ల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, గోదావరి పుష్కరాలకు ముందే అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అనంతరం విస్తా కాంప్లెక్స్ లో ఉన్న షాపులను తొలగించాల్సిన అవసరం ఉందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అక్కడి వ్యాపారులు ఆయనను కలిసి పుష్కరాల సమయంలో తమ జీవనోపాధికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయంగా వ్యాపారం చేసుకునేందుకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వ్యాపారుల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, వారి ఉపాధికి భంగం కలగకుండా తగిన ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి కేటాయించే అంశాన్ని సానుకూలంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సి. హెచ్. శ్రీనివాసరావు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి దామోదర్, ఇరిగేషన్ ఈఈ, పోలీసు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అన్నం కోసం కన్న పేగు కన్నీళ్లు

**ముగ్గురు మొనగాళ్లను కన్నాము అయినా ముష్టి ఎత్తు కోవలసి వస్తుంది అంటూ వృద్ధ దంపతుల రోదన లు**

**కన్న కొడుకులు పట్టించుకోవడం లేదు అంటూ పోలీస్ స్టేషన్ ని ఆశ్రయంచిన ఘటన**

**ఖాకిలా ముందు మంగ్య కన్నీళ్లు పెట్టుకోవడంతో కన్నీటి పర్యంతమైన ఖాకీలు**

**మానవత్వం మంట కలిసిన ఘటన మండలంలో చోటు చేసుకున్న వైనం**





**చంద్రుగొండ ప్రభాతవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం లో హృదయ విధారకమైన ఘటన చోటు చేసుకున్నది పట్టెడు అన్నం కోసం కన్నపెగు కన్నీళ్లు పెట్టుకుంటూ కనపడిన వారి నెల్ల వేడుకున్న తీరును చూసిన ఘటన మండల కేంద్రంలోని పలువురుని కంటతడి పెట్టించింది. కాటికి పోయే వరకు కంటికి రెప్పలా కాపాడవలసిన కన్నకొడుకులే ఉన్నదంతా లాగేసి కాళ్లతో తన్ని గెంటేయా డంతో ఆరు నెలలుగా అన్నం సరిగా లేక మృత్యు ఒడిలోకి వెళ్లే భార్యని తీసుకొని కాలినడకన ఖాకిల.. వద్దకు చేరుకున్న వృద్ధ దంపతులపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం వివరాల్లోనికి వెళితే...... చంద్రుగొండ మండలం తుంగారం గ్రామపంచాయతీ వెంగళరావు కాలనీకి చెందిన ధారావత్ మంగ్య బాజు అను దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు మంగ్య సింగరేణిలో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ ఉన్నత స్థితిలో ఉన్న కుటుంబం ముగ్గురు కొడుకులు కి పెళ్లిళ్లు కాగా చిన్న కుమారుడు కుటుంబ కలహాల నేపథ్యంలో మృత్యువాత పడడంతో ఉన్న ఇద్దరు కుమారులు ఒకరు మణుగూరు ఓసి లో విధులు నిర్వహిస్తూ ఉన్నత స్థాయిలో నివసిస్తున్నాడు. మరొకరు సత్తుపల్లి ఓసి లో పనిచేస్తూ తాను కూడా తక్కువేమీ లేదన్నట్టు గా బాగానే కూడా పెట్టుకుని మంచి జీవితాన్ని అనుభవిస్తున్నడు. ఈ క్రమంలో గత కొన్ని సంవత్సరాల క్రితం మంగ్య ఉద్యోగ విరమణ పొందడంతో వచ్చిన డబ్బుల్లో నుండి ఒక్కొక్కరికి ఏడు లక్షలు చొప్పున గ్రామ పెద్దల సమక్షంలో కొడుకులకు అందించాడు. తనకొస్తున్న పెన్షన్తో జీవనం సాగిస్తున్న క్రమంలో ఆరోగ్య సమస్యల మరియు భార్య బాజు అనారోగ్యం కావడంతో కొడుకులను ఆశ్రయించేందుకు వెల్లగా ఎవరు పట్టించుకోకపోవడంతో పాటు వారికి వస్తున్న పెన్షన్ కూడా కొడుకులు లోను తీసుకోవడం మంగ్యాకు జీవ్నన భారంతో పాటు భార్య అనారోగ్యం తో క్షీణించడం మరింత కుంగదీసింది దీంతో గ్రామ పెద్దలను కలిసి తమ గోడుని వెల్లబోసుకోగా గ్రామ పెద్దల సైతం పలుమార్లు కొడుకులను పిలిచి మందలించినట్లు తెలుస్తుంది. అయినా కొడుకులు పట్టించుకోకపోవడంతో కనీసం పట్టెడన్నమైన దొరుకుతుంది అన్న గంపెడు ఆశతో కొడుకుల ఇంటికెళ్లిన కన్న తల్లిదండ్రులకు కన్నీళ్లే మిగిలాయి దీంతో చేసేది ఏమీ లేక తను ఉంటున్న గ్రామంలోని ఓ రేకుల షెడ్ లో తలదాచుకుంటూ ఆరు నెలలకు పైగా అన్నము సమయానికి లేక గ్రామంలోనే కొన్నిసార్లు ముష్టి ఎత్తుకొని జీవించామంటూ మంగ్య కన్నీటి పర్యంతమైనరు భార్య బాజు అనారోగ్యం రోజు రోజుకు క్షీణించడంతో చూడలేక శుక్రవారం తమ కన్న కొడుకులు అన్నం పెట్టకుండా పట్టించుకోవడం లేదంటూ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసే అందుకు వచ్చి స్టేషన్ మెట్ల మీద తన భార్యని ఒడిలో పడుకోబెట్టుకుని రెండు చేతులు ఎత్తి ఖాఖీల ను వేడుకుంటూ తమ కొడుకులు తమను పట్టించుకునేలా చర్యలు తీసుకొని ఫిర్యాదు చేసిన ఘటన అక్కడున్న కొందరు కానిస్టేబుల్లు కన్నీళ్లు పెట్టుకున్నారు కఠినంగా వ్యవహరించవలసిన కానిస్టేబుల్ కనికరించి మానవత్వం మంటగలిసి పోతుంది అనటానికి ఈ ఘటనే ఉదాహరణ అంటూ చెప్పుకొస్తున్నారు. ఇలాంటి ఘటనలు మండలంలో పునరావృతం కాకుండా చూడాలని తల్లిదండ్రులను కొడుకులు చూసుకునేలా సంబంధిత అధికారులు మండ లంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేయాలని అదే విధంగా మంగ్య వృద్ధ దంపతులకు న్యాయం జరిగేలా చూడాలని మండల ప్రజలు ముక్తకంఠముతో వేడుకున్నారు. కొడుకులు పట్టించుకోవడం లేదు అన్నమాట 100!! వాస్తవంఉపసర్పంచ్ నరేష్ (తుంగారం గ్రామపం చాయతీ) వృద్ధ దంపతులను కొడుకులు పట్టించుకోవడం లేదు అని పోలీస్ స్టేషన్ ఆశ్యిన్నచిన మంగ్య మాటలన్నీ 100!! వాస్తవమే అని నరేష్ తెలిపారు ఒకప్పుడు గ్రామంలో ఓ వెలుగు వెలిగిన మంగ్య ప్రస్తుతం దయనియా స్థితిలో ఉంది అన్నారు. ఉంటానికి ముగ్గురు కొడుకులు ఉన్నారు ఒకరు మరణించగా ఇద్దరు బాగానే స్థిరపడి విలాస్వోవంతమైన జీవనం సాగిస్తున్నారు తల్లిదండ్రుల వద్ద ఉన్న డబ్బులన్నీ లాగేసుకున్నారు ఆఖరికి వారికి వచ్చే పెన్షన్ పై కూడా లోన్ తీసుకున్నట్లు తెలుస్తుంది గ్రామంలో కొడుకుల్ని పిలిపించి తల్లిదండ్రులను సరిగా చూసుకోవాల్సిందిగా పలుమార్లు మందలించనా వీరిలో ఏ ఒక్కరికి కాస్తయినా కనికరం లేదు. దానికి తోడు వస్తున్న ఒక్క పెన్షన్ కూడా సరిగా రాకపోవడం భార్య మృత్యువుతో పోరాడుతుంది ఈ సమయంలో కన్న కొడుకులు ఆ కన్నతల్లిదండ్రులకు అవసరం ఎంతైనా ఉండాలి అట్లాంటిది కన్న తల్లిదండ్రులను పట్టించుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు.

**పోలీసుల వివరణ....**

శుక్రవారం మంగ్య అనే వృద్ధ దంపతులు తమ కొడుకులు పట్టించుకోవడం లేదంటూ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసిన మాట వాస్తవమే అని తెలిపారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి మంగ్య కుటుంబానికి న్యాయం జరిగేలా చేస్తామన్నారు

# మణుగూరు ఏరియాలో 154 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**ఇప్పటి వరకు ఏరియాలో 705 మి.మీ. వర్షపాతం**

**సమిష్టి కృషితోనే అత్యధిక బొగ్గు ఉత్పత్తి సాధ**

**ఏరియా జీఎం రామచందర్**

మణుగూరు, ప్రభాత వార్త జూలై 31:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన నెలలో 154 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు, అధికారుల, కార్మికుల సమిష్టి కృషితోనే ఈ లక్ష్యసాధన సాధ్యమైందని ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన శుక్రవారం స్థానిక జీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.



మణుగూరు ఏరియాకు గత నెలకు గాను నిర్దేశించిన 6.48 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 10.01 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. అలాగే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 1 నుండి జూలై 31 వరకు 32.11 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 42.41 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి 132 శాతం ప్రగతి సాధించినట్లు వెల్లడించారు. గడిచిన నెలలో 10.01 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయగా, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మొత్తంగా 43.03 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు, ఓవర్ బర్డెన్ తొలగింపులో గడిచిన నెలలో 84 శాతం, ఏప్రిల్ నుంచి జూలై వరకు 78 శాతం పురోగతి నమోదైందన్నారు.

తక్కువ వర్షపాతంతో వేగవంతమైన ఉత్పత్తిఇప్పటివరకు మణుగూరు ఏరియాలో 705 మి.మీ. వర్షపాతం నమోదైందని, సాధారణం కంటే వర్షాలు తక్కువగా ఉండటంతో బొగ్గు ఉత్పత్తిని అత్యధికంగా సాధించగలిగామని తెలిపారు. మణుగూరు ఓపెన్ కాస్ట్ (ఓసీ) విస్తరణ కోసం భూసేకరణ ప్రక్రియ వేగంగా జరుగుతోందని చెప్పారు. పీకేఓసీ2 డిప్ సైడ్ బ్లాక్ సింగరేణి సంస్థకే దక్కుతుందనే నమ్మకం ఉందని, ఈ నెల 4, 5 తేదీల్లో వేలం ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు.

ఆరోగ్యం, సంక్షేమానికి పెద్దపీ టవర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సింగరేణి కార్మికుల కాలనీలతో పాటు అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో ఫాగింగ్, బ్లీచింగ్ పనులు వేగవంతం చేశామన్నారు. ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇటీవల పదవీ విరమణ పొందిన, మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు చెల్లించాల్సిన వివిధ సంక్షేమ నిధుల చెల్లింపులు, సీపీఆర్ఎంఎస్ కార్డుల జారీ, కారుణ్య నియామకాల ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తున్నామని ఆయన తెలిపారు .

ఈ సమావేశంలో ఏజీఎం (పర్సనల్) ఎస్. రమేష్, ఏజీఎం (ఐఈడీ) రాంబాబు, ఏరియా ఇంజనీర్ మదన్ నాయక్, పీకేఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీఓ) శ్రీనివాస్ చారి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పీకే ఓసి2 డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికి అప్పగించాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని పీకేఓసి2 డిప్ సైడ్ బ్లాక్‌ను జెన్కోకు కాకుండా వెంటనే సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మణుగూరులో సీపీఐ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ఆందోళన, రాస్తారోకో నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై కార్యకర్తలు పెద్ద ఎత్తున ఖిసేవ్ మణుగూరుఖి నినాదాలతో ధర్నా చేయడంతో విపరీతంగా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులను సర్దిచెప్పేందుకు యత్నించగా,





వాతావరణం వేడెక్కడంతో బలవంతంగా ఆందోళన విరమింపజేశారు. సీపీఐ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్, మిర్యాల రంగయ్య మాట్లాడుతూ... ఈ బ్లాక్‌ను సింగరేణికి ఇస్తే మరో 10 ఏళ్ల మనుగడ సాగుతుందని, ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 వేల కుటుంబాలకు ఉపాధి లభిస్తుందన్నారు. జెన్కోకు ఇచ్చి సింగరేణిని ప్రైవేటుపరం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని, అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.రామ్‌గోపాల్, సీపీఐ నాయకులు డి.సుధాకర్, జె.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైటీపీఎస్ ప్రైవేటీకరణపై విద్యుత్ జేపీసీ నిరసన

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31:

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్)లోని స్టేజ్1, స్టేజ్2 పరిధిలోని యాష్, కోల్ ప్లాంట్లను ప్రైవేటీకరించే ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జేపీసీ ఆధ్వర్యంలో శుక్రవారం బీటీపీఎస్ ప్రధాన గేటు ఎదుట ఉద్యోగులు నిరసన తెలిపారు. విద్యుత్ యాజమాన్యాల వైఖరికి వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జేపీసీ రీజినల్ కన్వీనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ రంగం ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే ప్రజా సంక్షేమానికి దోహదపడుతుందన్నారు. జెన్‌కోను ప్రైవేటీకరించే యత్నాలు శోచనీయమని, ప్రైవేటీకరణ ప్రతిపాదనలను ఉపసంహరించుకోకపోతే రానున్న రోజుల్లో రిలే నిరాహార దీక్షలతో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.మహేష్ వి. ప్రసాద్, వెంకట్రామ్, శోభన్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31:

మణుగూరు మండల పరిధిలోని గోదావరి తీరప్రాంతాలైన చిన్నరావిగూడెం, కమలాపురం, కొండాయి గూడెం గ్రామాల నదీ ప్రవాహ తీవ్రతను శుక్రవారం మణుగూరు సీఐ పాటి నాగబాబు, తాసిల్దార్ నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీకాంత్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సర్వేర్ నరేష్‌లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ నాగబాబు మాట్లాడుతూ.. ప్రవాహ ఉధృతి దృష్ట్యా తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ నదిలోకి దిగవద్దని విజ్ఞప్తి చేశారు. మరోవైపు, కమలాపురంలో వరద ముంపునకు గురైన పంట పొలాలను మండల వ్యవసాయ విస్తరణ అధికారి డాక్టర్ కొమరం లక్ష్మణరావు పరిశీలించి నష్ట తీవ్రతను అంచనా వేశారు. నీరు తగ్గాక పంటల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించి, ప్రభుత్వం నుంచి అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తామని రైతులకు భరోసానిచ్చారు

## జిపిఎస్ పాఠశాలల్లో విద్య బలోపేతం చేయాలి

**ఓటర్ల సవరణ ప్రక్రియను సకాలంలో పూర్తిచేయాలి**

**మణుగూరులో పర్యటించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31:



గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలోని జిపిఎస్ పాఠశాలల్లో పిల్లలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావలని, ఉద్దీపకం వర్క్ బుక్ అంశాలను సులభంగా బోధించాలని పినపాక నియోజకవర్గం ఈఆర్వో, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలోని సింగారం జిపిఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి, బోర్డుపై రాయించి వారి సామర్థ్యాలను పరిశీలించారు. పిల్లలు సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజూ పిల్లలు బడికి వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు 97.66 నమోదు పూర్తయిందని, మిగతా ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్, ఎలక్షన్ డిటి అనూష, డిటి రామారావు, ఆర్ ఐ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## బాల వెలుగుకు ఆర్థిక సాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31:



మణుగూరు మండలం లోని సంతోష్ నగర్ లో గల బాలవెలుగు ఖివిద్యా ర్థుల సౌకర్యార్థం దివం గత లయన్ ఇ.ఆర్.కె. ప్రసాద్ రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు శుక్రవారం పాఠశాల రేకుల షెడ్డు రిపేరు నిమిత్తం రూ. 20,000 నగదు సాయంతో పాటు విద్యార్థుల భోజన వసతి కోసం రూ. 10,000 అందజేశారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొబ్బల వెంకటప్పయ్య, సెక్రటరీ కత్తి రాము, సభ్యులు ఎం . నాగేశ్వరరావు, ఏ. నాగేశ్వరరావు, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది మృతికి బిఆర్ఎస్ సంతాపం



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31:

తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అస్వస్థతతో హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడవడం పట్ల శుక్రవారం మణుగూరు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఐదు రోజులుగా మృత్యువుతో పోరాడి ఆయన కన్నుమూయడం బిఆర్ఎస్ పార్టీకి, ఉద్యమ శ్రేణులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సంతాప కార్యక్రమంలో మణుగూరు సొసైటీ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు కుర్రి నాగేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీనివాస్, ఆడపా అప్పారావు, ముద్దంగుల కృష్ణ, వడ్లూరి రాంబాబు, గుర్రం సృజన్, జక్కం రంజిత్, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజుపేటకు మౌలిక వసతులు కల్పించండి



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 31:

మణుగూరు పట్టణంలోని రాజుపేట గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కురం రవి స్థానిక ప్రజలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ కూచిపూడి బాబు, నాయకులు చెవుల రవికుమార్, దాసరి లింగయ్య, భాస్కర్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండాలి

**ఇల్లందు, జులై 31, ప్రభాతవార్త:**

రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా చర్యలు తీసుకోవాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక రాజస్థాన్ ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ఇల్లెందు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన అధికారులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ముందుగా మండలాల వారీగా ఇంటింటి సర్వే, ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులు, దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలపై అధికారులు పురోగతి నివేదికను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం



కనకయ్య మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ఇంటింటి వివరాల సేకరణను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తరఫున నియమితులైన ఓటరు జాబితా ప్రతినిధులు ఈ ప్రక్రియలో అధికారులకు సంపూర్ణ సహకారం అందిస్తారని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపే అన్ని ప్రక్రియలను పూర్తి చేసి ఖచ్చితమైన ఓటరు జాబితాను సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇల్లెందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోళ్ళ సూర్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాము, కామేపల్లి, గార్ల, టేకులపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, తాళ్లపల్లి కృష్ణగౌడ్, లక్కినేని శ్యాంబాబు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## 3 న మాస్ లైన్ జనరల్ బాడీ సమావేశం

**.గుండాల, జులై 31 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో మండల జనరల్ బాడీని ఆగస్టు 3న నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మండల కార్యదర్శి కోరం శాంతయ్య పిలుపునిచ్చారు. ఈ జనరల్ బాడీకి ముఖ్య అ తిథులుగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య. చంద్ర అరుణలు పాల్గొనను ఉన్నట్లు తెలిపారు. భారత దేశంలో ఫాసిస్ట్ విధానాలు ఈ దేశ, రాష్ట్ర పాలకులు అవలంబిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగం పౌర సమ్మాజ ప్రశ్నించే గొంతుకల పై దాడులు విద్యావ్యవస్థలో ప్రశ్నాపత్రాలు లీకేజీ, దేవదాయ శాఖలో కానుకల చోరీ, రెవిన్యూ శాఖలో భూముల చోరీ ఇలా దేశంలో ప్రజాస్వామ్యం హక్కులు కాలరాయ పడుతున్నా యని, అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ నేపథ్యంలో ఈ జనరల్ బాడీని విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా మండల కమిటీ పిలుపునిస్తుందని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి అశ్రునివాళులు



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం లో తెలంగాణ ఉద్యమ సహచరుడు పెద్ది సుదర్శన్ రెడ్డి యశోద హాస్పిటల్ లో మృత్యువుతో పోరాడి గత రాత్రి తుది శ్వాస విడిచి స్వర్గస్తులైన సందర్భంగా ఉద్యమకారులందరూ ఆయన మరణానికి జీర్ణించుకోలేకపోయారు ఉద్యమకారుల సహచర్లతో టేకులపల్లి నాయకులు వారితో పని చేసిన గత జ్ఞాపకాలను కొని ఆడారు ఆ సందర్భంగా టేకులపల్లి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొతులతో అశ్రు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి భారత రాష్ట్ర సమితి మాజీ అధ్యక్షులు తేజావత రవి నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు కుమ్మరి కిరణ్ కుమార్ ఉద్యమ నాయకులు తేజావత్ వస్త్రం నాయక్ టేకులపల్లి సర్పంచి బోడ బాలు నాయక్ ఉపసర్పంచ్ అనంతుల వసంత లక్ష్మి మహిళా అధ్యక్షురాలు ఆ మెడ రేణుక అప్పారావు మాజీ ఎంపీటీసీ కొట్టే సురేషు మాలపూల రవి నాగేశ్వరరావు మురికి మహేష్ బాబు అమర్ సింగ్ తేజావత్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దికి అధికార లాంచనాలతో అంత్యక్రియలు

**నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అంత్యక్రియలను అధికార లంచనాలతో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారి చేసింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషిచేసిన ఉద్యమకారుడు అయినందున ఆయన అంత్యక్రియలను ప్రభుత్వమే నిర్వహించాలని చెప్పడంతో అందుకు ఏర్పాట్లు చేశారు. దీంతో పెద్ది సుదర్శన్‌రెడ్డి అంతిమ యాత్రకు అరుదైన గౌరవం దక్కింది. నల్లబెల్లిలోని ఆయన స్వగృహానికి ఆర్డీవో, ఎంఆర్వో, పోలీస్ అధికారులు చేరుకొని నివాళ్లర్పించారు. పార్టీలక తీతంగా కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, బసవరాజు సారయ్య, గుండు సుధారాణి, ఇతర కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. పోలీసులువందన సమర్పణ చేసి అనంతరం ఐదు రౌండ్లు గన్‌ఫైర్ చేసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఇందుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్దికి ప్రభుత్వ లాంచనాలతో దహన సంస్కారాలు నిర్వహించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్ది మృతికి సంతాపంగా నర్సంపేట బంద్

**నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి అకాల మృతికి సంతాపంగా శుక్రవారం నర్సంపేటలో వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. పట్టణంలోని వర్తక వ్యాపార దుకాణాలతో పాటు ప్రైవేటు విద్యా సంస్థలు ఇతర వ్యాపార సంస్థలు బంద్‌ను పాటించి దహన సంస్కారాల్లో పాల్గొని పెద్దికి ప్రగాడ సానుభూతిని తెలిపారు.

## లింగన్న ఆశయాల సాధనకు పోరాడాలి



**ఇల్లందు అర్బన్, జూలై 31, ప్రభాతవార్త:**

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర నాయకుడు, ఆదివాసీల ముద్దుబిడ్డ అమరుడు కామ్రేడ్ పూనెం లింగన్న ఆశయాల సాధన కోసం పోరాటాలను కొనసాగించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, ఇల్లందు విభాగ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఇల్లందులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం కామ్రేడ్ పూనెం లింగన్న ఏడో వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి ఎం.డి. రసుద్దీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం యుక్తవయస్సులోనే పోరాట బాట పట్టిన లింగన్న, ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు రాజీలేని పోరాటం చేశారని కొనియాడారు. ఆదివాసీల పోడు భూముల రక్షణ, తునికాకు గిట్టుబాటు ధర, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను రాజకీయంగా చైతన్యపరిచిన నాయకుడిగా లింగన్న సేవలను గుర్తు చేశారు. పేద ప్రజల కోసం పోరాడిన అమరుల త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. గుండాల ప్రాంతంలోని ఖనిజ సంపదపై కన్నేసిన కార్పొరేట్ శక్తులకు లింగన్న వంటి నాయకులు అడ్డుగా నిలవడంతో కుట్రపూరితంగా బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్య చేశారని ఆరోపించారు. ఆయన భౌతికంగా లేకపోయినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి, పోరాట స్ఫూర్తిగా కొనసాగుతున్నారని అన్నారు. కామ్రేడ్ లింగన్న స్మారక స్థూప నిర్మాణానికి ఇప్పటికీ అనుమతి ఇవ్వకపోవడం బాధాకరమని, ఆయన తల్లి పట్టా భూమిలో నిర్మించిన స్థూపాన్ని కూడా కూల్చివేశారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కామ్రేడ్ లింగన్న స్మారక స్థూప నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకుముందు కామ్రేడ్ పూనెం లింగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కే. సారంగపాణి, జె. సీతారామయ్య, ు డి. ప్రసాద్, తోడేటి నాగేశ్వరరావు, పార్టీ, కొప్పుల శ్రీనివాస్, రావూరి ఉపేందర్‌రావు, నరాటి వెంకన్న, పందిర్లపల్లి వీరన్న, మేకల వినోద్, గుర్రం యాదగిరి, రామిశెట్టి నరసింహరావు, ఎం. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ నూతనకమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**కొడకండ్ల, జూలై 31 ప్రభాతవార్త :**

లయన్స్ క్లబ్ ఆఫ్ కొడకండ్ల 2026-27 సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నికైన నూతనకమిటీ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్. సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతనఅధ్యక్షులు పసునూరి మధుసూదన్, సెక్రెటరీ విశ్వనాధుల జ్ఞానేశ్వరచారి, కోశాధికారి పసునూరి నవీన్ కుమార్ ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సంవత్సరం పదిమంది సభ్యులు నూతనంగా చేర్పించడం జరిగిందని, సేవా కార్యక్రమాలలో మొదటగా కొడకండ్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన జవ్వాజి సంజన, సులోచనలకు ఉన్నత విద్యను అభ్యసించడానికి లయన్స్‌క్లబ్ ఆఫ్ కొడకండ్లటౌన్ తరపున రూ.60వేల విలువైన చెక్కు అందించినట్లు తెలిపారు.

## వి బి జి రాందేవ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**గుండాల జూలై 31 ప్రజావార్త :**

వీబిజీ రాంజీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం సాధన కొరకు రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు గుండాల మండల పరిషత్ కార్యాలయం ముందు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది శుక్రవారం శాంతియుత నిరసన చేపట్టారు. పే స్కేల్ వెంటనే అమలు చేయాలి, అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలి, ఉద్యోగుల బదిలీలు వెంటనే చేపట్టాలి, మితిమీరిన పని వత్తిడిని తగ్గించాలి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలిని తదితర డిమాండ్లపై నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వం,ఉన్నతాధికారులు స్పందించి తమ డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధనపు కార్యక్రమ అధికారి శ్రీ రవితేజ, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీ రవికుమార్, టి ఏ లు కృష్ణ,నవీన్, లక్ష్మి కంప్యూటర్ ఆపరేటర్ లు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పని ఒత్తిడి తగ్గించి మా సమస్యలను పరిష్కరించండి.....

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం పరిషత్ కార్యాలయం లో బీవీ రాంజీ ఉద్యోగుల రాష్ట్ర నాయకత్వం దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం శాంతియుత నిరసన చేపట్టారు వారి ప్రధాన డిమాండ్లు వెంటనే పే స్కేల్ అమలు చేయాలి, అర్హులైన ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలి, ఉద్యోగ బదిలీలను చేపట్టి మితిమీరిన పని ఒత్తిడిని తగ్గించాలి, ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి, ఫారిన్ పెద్దమ్మ డిమాండ్ అధికారులకు స్పందించి వారి సమస్యలను సానుకూలంగా స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏపీఓ కాలంగి శ్రీనివాస్ ఈసీ తిరుపతయ్య టి ఏ లు తదితరులు పాల్గొన్నారు

## మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడిగా సంతోష్

**చెన్నారావుపేట, జులై 31, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండల కేంద్రంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటిని శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన అద్యక్షుడిగా వరంగంటి సంతోష్‌ను ఉపాధ్యక్షునిగా ఎదురబోయిన వీరమల్లు, కార్యదర్శిగా ముత్యం రాజులు సభ్యుల ఓట్ల ద్వారా ఎన్నికయ్యారు. అలాగే పాలకవర్గ సభ్యులుగా అల్లాడి భాస్కర్ చామంతుల రాజు, చింతకాయల లక్ష్మీనారాయణ, చింతకాయల నరేందర్, హంస వెంకటనారాయణ, హంస వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. కాగా ఎన్నికల అధికారిగా కీరునాయక్‌లు వ్యవహరించారు .ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తాను ఈ పదవికి ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సంఘం సభ్యుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని రంగాల్లో ముందుకు నడిపించడమే నా ప్రధాన కర్తవ్యం

**!! ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

దమ్మపేట, జూలై 31 (ప్రభాతవార్త):

అన్ని రంగాలల్లో నియోజకవర్గ వర్గాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించడమే నా ప్రధాన కర్తవ్యం అని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించి, పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను ఎమ్మెల్యే పరిశీలించారు. జగ్గారం గ్రామపంచాయతీ పరిధిలోని కొడిశల గూడెం, జగ్గారం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి,



పరిశీలించారు. అనంతరం శ్రీరాంపురం గ్రామానికి చెందిన బోగి సారధికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు. అదే విధంగా, శ్రీరాంపురంలో నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణ పనులతో పాటు వాటి నాణ్యతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొండివర్రె గ్రామంలో నిర్మిస్తున్న విఒ భవన నిర్మాణ పనులను, అలాగే పాత చీపురుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని పరిశీలించారు. విద్యా రంగానికి ప్రాధాన్యమిస్తూ నాగుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల విద్య, మౌలిక సదుపాయాలు, విద్యా పురోగతి గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నాగుపల్లి ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మల్కారం పంచాయతీ పరిధిలోని గుత్తావారిగూడెం గ్రామంలో నిర్మించిన నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా సందర్శించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిశెట్టి సత్యప్రసాద్, వాసం శ్రీను, మడకం రాజేష్, గురు!!మర్తి, పూనెం వెంకటేశ్వరరావు, కాక రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జైల్ బరోని విజయవంతం చేయాలి

దమ్మపేట, జూలై 31 (ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గస్టు 10న తల పెట్టిన జైల్ బరో కార్యక్రమం విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ కోరారు. ఆగస్టు 10న జైల్ భరో ప్రచారంలో భాగంగా శుక్రవారం లింగాలపల్లి, తాటిమల్లమ్మ గుంపు, మల్లారం, దమ్మపేట, మందలపల్లి గ్రామంలో అంగన్వాడి, ఆశ వర్కర్ల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుత దేశంలో స్కీం వర్కర్లు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు మహిళలకు అందుతున్న కొద్దిపాటి సబ్సిడీలను కూడా రద్దుచేసి బడా పెట్టుబడిదారులకు బహుళ జాతి కంపెనీలకు విచ్చలవిడిగా రాయితీలుస్తున్న కేంద్ర ప్రభుత్వం ఒక క్షణం కూడా పరిపాలించే అర్హతలేదని అన్నారు. నాడు క్విట్ ఇండియా నినాదంతో తెల్ల దొరలను వెళ్లగొట్టి 86 సంవత్సరాలు నిండిందని ఆ నినాదం స్ఫూర్తితో జైల్ బరో కార్యక్రమంలో భాగంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం తన కార్పొరేట్ మతతత్వ విధానాలు వ్యతిరేకంగా ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడించాలని ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, వజ్రమ్మ, సరోజినీ, భద్రమ్మ, కృప, తిరుపతమ్మ, చిట్టెమ్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## విబిజి రామ్ జీ ఉద్యోగుల పెన్‌డౌన్

దమ్మపేట, జూలై 31 (ప్రభాతవార్త):

రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు దమ్మపేట మండలంలో వీబీ జిరామ్ జీ ఉద్యోగులు శుక్రవారం విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాన్ని



చేపట్టారు. మండల కేంద్రంలో ఉద్యోగులందరూ 'పెన్ డౌన' కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర జేఏసీ ఆదేశాల మేరకు ఈ పెన్ డౌన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశామని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెఏసి అధ్యక్షులు వేముల సుధాకర్, జిల్లా కోశాధికారి జిడిఆర్ పట్నాయక్, జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ కోశాధికారి రాఘవరావు, జెఈఒ స్వామి, టిఏలు నాగమణి, లక్ష్మయ్య, సింధూరి, కంప్యూటర్ ఆపరేటర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల సంతాపం

దమ్మపేట, జూలై 31 (ప్రభాతవార్త):

నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందడం అత్యంత బాధాకరమని దమ్మపేట బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ పోరాటంలో వరంగల్ జిల్లా ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, తెలంగాణనే శ్వాసగా, నీతి నిజాయితీతో ప్రజాజీవనం సాగించిన సుదర్శన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఆదర్శప్రాయమన్నారు. ఉద్యమకాలం నుంచి చివరిశ్వాస వరకూ గులాబీ జెండా నీడలో, పార్టీ అడుగుజాడల్లో నడిచిన పెద్ది, అటు పోరాటంలోనూ, ఇటు నియోజకవర్గ అభివృద్ధిలోనూ తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నారని, పార్టీ పట్ల అత్యంత విధేయతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అశ్వారావుపేట అర్బన్, జూలై 31 (ప్రభాతవార్త):

పట్టణంలో నేడు అనగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలో కొత్తగా వేసిన టవర్స్‌పై 33కెవి గంగారం లైన్‌రోడ్ క్రాసింగ్ పనులు జరుగుతాయని కావున పట్టణంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు గమనించాలని కోరారు.

## మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి అదృశ్యం

కొత్తగూడెం క్రైమ్ , జూలై 31 (ప్రభాతవార్త):

రామవరం గ్రామానికి చెందిన మల్లరపు రమేష్ (42) ఈ నెల 26న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు గాలించినా ఆచూకీ లభించకపోవడంతో తల్లి రాజమ్మ టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



రమేష్ మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నాడని, ఇంటి నుంచి వెళ్లే సమయంలో లైట్ బ్లూ టీషర్ట్, గ్రే ప్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు క్రైమ్ నంబర్ 119/2026 కింద మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు టూ టౌన్ ఎస్ఐ జీవన్ రాజు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9676347413 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.




## రాబోవు మూడు సంవత్సరాలకు అభివృద్ధి ప్రణాళిక

దమ్మపేట రూరల్ జూలై 31 (ప్రభాతవార్త :

రాబోవు మూడు సంవత్సరాల ప్రజా అవసరాలు దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి ప్రణాళికను జీపిడిపి గ్రామ సభలో దమ్మపేట సర్పంచ్, కార్యదర్శి ఆధ్వర్యంలో పాలకమండలి రూపొందించారు. గ్రామస్తుల నుంచి అభివృద్ధి ప్రతిపాదనను స్వీకరించాలని సర్పంచ్ పగడా రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత కుమార్, పాలకమండలి సభ్యులు



తీర్మానించారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతులు ఇంకుడు గుంతలు, ప్లాస్టిక్ నిర్మూలన, డ్రైన్ నిర్మాణం, డంపింగ్ యార్డ్ లో టాయిలెట్, కల్వర్టులపై వంతెన నిర్మాణం, ఐదు కిలోమీటర్ల సిసి రోడ్లు, 1500 ఎల్ఈడి లైట్లు, 2000 పంపు కనెక్షన్లు, రూఫ్ అవసరమైన పాఠశాలలకు, స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణం,వాటర్ సంరక్షణ, రైతుల పొలాల్లో ఫామ్ పాండ్స్ నిర్మాణం, ప్రభుత్వ కార్యాలయంలో ఇంకుడు గుంతలు, భగీరథ నుండి శుద్ధినీరు వంటి అభివృద్ధి ప్రణాళికను పాలకమండలి తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న శెట్టి యుగంధర్, ముక్కేశ్వరరావు, గోపి, పిట్టల శ్రీనివాసరావు, దాస్ రోజు రామారావు, గట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## జనసేన ముఖ్య కార్యకర్తల సమావేశం

దమ్మపేట రూరల్ జూలై 31 (ప్రభాతవార్త :



అశ్వారావుపేట నియోజకవర్గ జనసేన ముఖ్య కార్యకర్తల సమావేశం ఆగస్టు 2 న దమ్మపేట వినాయక ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు జనసేన మండల అధ్యక్షుడు ఎస్.కె రెహమాన్ తెలిపారు. జనసేన ముఖ్య నాయకుల సమావేశానికి జనసేన రాష్ట్ర నాయకులు గడాల శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని ఈ యొక్క కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వీర మహిళలు, జనసేన కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## కొబ్బరిబోర్డు డిప్యూటీ డైరెక్టర్‌ను కలిసిన రైతులు

అశ్వారావుపేట అర్బన్, జూలై 31 (ప్రభాతవార్త):

కొబ్బరి సాగు చేస్తున్న రైతులు శుక్రవారం విజయవాడలోని కొబ్బరిబోర్డు డైరెక్టర్ మంజూనాథరెడ్డిని కలిశారు. డైరెక్టర్ కార్యాలయంలో ఆయనను కలుసుకున్న రైతు నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య, కాసాని పద్మశేఖర్, పసుపులేటి ఆదినారాయణలు తెలంగాణ కొబ్బరి రైతుల సబ్సిడీ ఎరువులు రెండవ కోట విషయంపై మాట్లాడారు. ఇదే క్రమంలో కొత్తగ దరఖాస్తు పెట్టుకునేవారి గురించి డిప్యూటీ డైరెక్టర్‌తో మాట్లాడారు.



# జూనియర్ కళాశాల సౌకర్యాలు మెరుగుపరచాలి

## ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

## సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కళాశాల లో సర్వే

*కారేపల్లి జులై 31 ప్రభాతవార్త*

సింగరేణి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలపై శుక్రవారం సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. సర్వే లో వెలుగులోకి వచ్చిన సమస్యలపై కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. విజయకుమారితో చర్చించారు. ఈసందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కె. నరేంద్ర మాట్లాడుతూ



కళాశాలలో 7 గ్రూపులు, 14 సెక్షన్లలో 380 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ తగినన్ని తరగతి గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రంథాలయం, ల్యాబ్ వంటి సౌకర్యాలు కూడా ఇరుకు గదుల్లో కొనసాగుతున్నాయని, కనీసం మరో ఆరు అదనపు తరగతి గదులు అవసరమని తెలిపారు. కళాశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థుల భద్రత లేకుండా పోయిందన్నారు. ఆటస్థలం ఉన్నప్పటికీ అది గొర్రెలు, బర్రెల మేత స్థలంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు ప్రహరీ గోడ నిర్మాణం వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రభుత్వ హాస్టల్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కిరాయి భవనంలో నడుస్తున్న హాస్టల్లో సరైన సౌకర్యాలు లేవని, ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ శాశ్వత హాస్టల్ భవనం నిర్మించడంలో ప్రభుత్వం నిరక్ష ్యం చేస్తోందని విమర్శించారు. కళాశాలలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని,నిర్వహణ కోసం బిల్లులు సమర్పించినప్పటికీ మెయింటెనెన్స్ నిధులు విడుదల కాకా సౌకర్యాల కల్పనలో జాప్యం జరుగుతుందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నెలలు గడుస్తున్నవిద్యార్థులకు యూనిఫాం ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిరక్ష ్యం చేస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) బృందం కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి, అధ్యాపకులు, విద్యార్థులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా విద్య సంస్థల సర్వేలో గుర్తించిన సమస్యలను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే విద్యార్థులు, తల్లిదండ్రు లను ఐక్యం చేసి ఆందోళన చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాసంఘాల నాయకులు యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్ బాబు, వల్లబోయిన కొండలరావు, ముక్క సీతారాములు, ధారావత్ వినోద్, షేక్ సైదులు, వెంకటేశ్వర్లు,

# పశువుల షెడ్ల బిల్లులు చెల్లించేది ఎప్పుడు...?

## ఇంకుడు గుంతలు తీయలేం....

## బోర్లకు సబ్సిడీ కల్పించండి సాగునీటి విడుదలపై స్పష్టత ఇవ్వాలి

## విప్పలమడక గ్రామ సభలో తీర్మానం

*వైరా టౌన్ జులై 31 (ప్రభాతవార్త)*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గత రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన పశువుల షెడ్లకు బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పశువుల షెడ్లకు బిల్లులు చెల్లించకుండా పొలాల్లో ఇంకుడు గుంతలు తవ్వాలని అధికారులు సూచించడంపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో శుక్రవారం ఎల్ నీనో ప్రభావం పై గ్రామ సర్పంచ్ మేడా హేమిమా చక్రపాణి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పశువుల షెడ్లు నిర్మించిన లబ్ధిదారులు తమ బిల్లులు ఇంకెన్నేళ్లకు మంజూరు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని మండలాల్లో పశువులు షెడ్లకు బిల్లులు మంజూరు చేసినప్పటికీ వైరా మండలంలో లబ్ధిదారులకు ఎందుకు బిల్లులు రావడం లేదని ప్రశ్నించారు. వెంటనే బిల్లులు చెల్లించకుంటే శాంతియుత నిరసన చేపడతామని హెచ్చరించారు. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్ సమస్యను మండల అధికారులు దృష్టికి తీసుకువెళ్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏఈవో యశ్వంత్ మాట్లాడుతూ పొలాల్లో ఇంకుడు గుంతలు తీయించాలని కోరారు. అయితే రైతులు విబీసీ రాంజీ పథకం కింద పొలాల్లో ఇంకుడు గుంతలు తీయలేమని స్పష్టం చేశారు. కుంట స్థలంలో ఇంకుడు గుంతలు తీస్తే ఆ కుంటలోని నీరు పంటలకు సరిపోదని పేర్కొన్నారు. అందువలన వీబీజీ రాంజీ పథకం కింద ఇంకుడు గుంతల కోసం మంజూరు చేసే రూ.1.25 లక్షల నగదులో 70!! నగదు రైతులు పొలాల్లో బోర్లు నిర్మించేందుకు ఇవ్వాలని కోరారు. బోర్లు నిర్మిస్తే పంటలకు ఎప్పుడు సాగునీరు అందుబాటులో ఉంటుందని చెప్పారు. అదేవిధంగా వైరా రిజర్వాయర్ నుంచి ఆయకట్టులో పంటల సాగుకు నీటి విడుదల విషయమై స్పష్టత ఇవ్వాలని రైతులు కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేడా హేమిమాచక్రపాణి మాట్లాడుతూ గ్రామంలో బహిరంగ మలవిసర్జన నిషేధమని, నిషేధ ఆజ్ఞలను ఉల్లంఘిస్తే పంచాయతీ ఆధ్వర్యంలో జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఫుల్ వీల్స్ ట్రాక్టర్లను గ్రామంలోని రోడ్లపై తిప్పవద్దని సూచించారు. గడచిన గ్రామసభ నుంచి ఇప్పటివరకు గ్రామంలో ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల ద్వారా సుమారు రూ.12 లక్షలతో అభివృద్ధి పనులు జరిగాయని స్పష్టం చేశారు. పది రోజుల్లోపు విద్యుత్ శాఖ మంజూరు చేసిన రూ.6.50 లక్షల నగదుతో నూతన మిడిల్ పోల్స్ ఏర్పాటు చేస్తారని వివరించారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం విప్పలమడక గ్రామంలో సర్ కార్యక్రమంలో భాగంగా 100!! ఓట్లను ఆన్లైన్ చేసిన బిఎల్వోలు బూర్గు శైలజ, తేళ్ళూరి కృష్ణవేణి లను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూర్గు లూర్దమ్మ, మాజీ సర్పంచులు తుమ్మల జాను పాపయ్య, కొల్లికొండ వీరభద్రం మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, సోమలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వీరపనేని చెన్నకేశవరావు, గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు, జిపిఓ మహబూబి, వార్డు సభ్యులు పారుపల్లి నిఖిత, సత్తెనపల్లి మాధవి, కాశీమాల సామేలు, తెల్లూరి వెంకటయ్య, బూర్గు నందిని తదితరులు పాల్గొన్నారు.




# బీసీ వసతి గృహాలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్.

*ఏన్కూరు, జులై 31, ప్రభాత వార్త :*

బీసీ వసతి గృహాలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని వ్యవసాయ మార్కెట్ కమి టీ చైర్మన్ గుగ్గులోతు లచ్చిరాం నాయక్ అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని బీసీ బాయ్స్ హాస్టల్లో ఉంటు న్న 60 మంది విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన దుప్పట్లు..ప్లేట్లు..గ్లాసులు..వివిధ రకాల వస్తువులను గుగ్గులోతు లచ్చిరాం నాయక్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా గుగ్గులోతు లచ్చిరాం నాయక్ మాట్లా డుతూ..విద్యార్థులు చదువుతోపాటు ఆట పాటల్లోనూ ముందుండాలని ఆయన కోరారు.హాస్టల్లో చదివి ఎంతో మంది విద్యార్థులు ఉన్న స్థాయికి ఎదిగారని ఆయన అన్నారు.రోజు చదవడానికి..ఆడుకోవడానికి మరియు విశ్రాం తి తీసుకోవడానికి సరైన టైం టేబుల్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు.కఠినమైన సబ్జెక్టులను స్నేహితుల తో కలిసి చర్చించుకోవడం ద్వారా.. సులభంగా అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు.మంచి ఆహారం తీసుకుం టూ..శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ఏకాగ్రత కుదురుతుందని ఆయన అన్నారు.విద్యార్థుల సమస్యలు ఏ మైనా ఉన్నాయా అని ఆయన అడిగి తెలుసుకున్నారు.హాస్టల్లో ఫ్యాన్లు లేక ఇబ్బందులు పడుతున్నామని విద్యా ర్థులు తెలిపారు.వెంటనే స్పందించిన ఏన్కూరు మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు విద్యార్థులకు కావాల్సి న ఎనిమి ది ఫ్యాన్లను అందజేస్తామని విద్యార్థులకు ఆయన హామీ నిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ హాస్టల్ వార్డెన్ ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తంబళ్ల సామేలు,శాంతారావు,భాగ్యరాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# టేకుల తండాలో ముమ్మరంగా క్లోరినేషన్

*కామేపల్లి, జూలై 31 ప్రభాత వార్త :*



కామేపల్లి మండలం టేకుల తండాలో సర్పంచ్ జర్పుల రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ముమ్మరంగా క్లోరినేషన్ నిర్వహించారు.వర్షా కాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజా ఆరోగ్య పరిరక్షణ కొరకు ముందు జాగ్రత్త చర్యగా క్లోరినేషన్ నిర్వహించారు.మంచినీటి వనరులను శుద్ధి చేశారు.మురికి నీటి గుంటలను తొలగించారు.రహదారులకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లారు.ఈ సందర్భంగా సర్పంచ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవా లని అన్నారు.ఈ కార్యక్ర మంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు, పంచాయతీ సిబ్బంది వెంకటేష్,అతిరామ్, స్థానికులు పాల్గొన్నారు.

# వి బి జి రాంజీ ఉద్యోగులు పెన్డౌన్ షట్ డౌన్ కు నిర్ణయం

## జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ జాయింట్ కలెక్టర్ డి ఆర్ డి ఓ లకు సమ్మె నోటీసులు

*తల్లాడ జులై 31 :ప్రభాతవార్త*

వి బి జి రాంజీ పథకంలో రెండు దశాబ్దాల నుండి విధులు నిర్వహిస్తున్న నేటి వరకు పే స్కేల్ అమలు సే వా నియమాలు పదోన్నతులు ఉద్యోగ హక్కు లకు భద్రత కల్పించకపోవ దాన్ని నిరసిస్తూ జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెన్డౌన్ షట్ డౌన్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ సిహెచ్ కోటయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ డి ఆర్ డి ఓ కొండపల్లి శ్రీరామ్ కు వినతి పత్రాలు సమర్పించారు జాతీయ ఉపాధి హామీ పథకంలో రెండు దశాబ్దాలు గా పనిచేయగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం విబి జి రాంజీ పథకం గా మార్చి తమ చేత వెట్టి చాకిరి చేయిస్తూ తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి మాత్రం ఒప్పుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత్యంతరం లేని పరిస్థితుల్లో జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వా లు ఇచ్చిన హామీ అమలు చేయమని సమ్మెకు దిగడం జరుగుతుందని వెల్లడించారు 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఒక్కసారి కూడా ప్రమోషన్లు ఇవ్వకపోగా ఇచ్చిన హామీలను కూడా అమలు చేసే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదని భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడంలో భాగంగా పెండౌన్ షట్ డౌన్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని భవిష్యత్తులో తమ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని సంఘం నాయకులు సిహెచ్ కోటయ్య పి కిరణ్ కుమార్ జి దీపక్ అశోక్ రావు సునీత వెంకట్రావు నరేష్ జీ నరసింహారావు ఎం రమేష్ టి మదన్ లు హెచ్చరించారు



# సత్తుపల్లి ఓసి 3 ప్రాజెక్టును సింగరేణికి కేటాయించాలి...

**సత్తుపల్లి జులై 31 ప్రభాతవార్త**

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని సత్తుపల్లి ఓపెన్ కాస్ట్ 3 బ్లాక్ ను సింగరేణి కంపెనీకి కేటాయించాలని, తద్వారా ప్రైవేట్ కంపెనీకి కేటాయించకుండా ఆపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ డిమాండ్ చేశారు. సత్తుపల్లి లో శుక్రవారం జరిగిన ముఖ్యకార్యకర్తలసమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో మూడు బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు సంస్థలు దక్కించుకోవడం జరిగిందని వాటిని రద్దుచేసి తాటిచెర్ల టు బ్లాక్ ని ఇప్పటికే సింగరేణికి అప్పగించడం జరిగిందని అదేవిధంగా



సత్తుపల్లి త్రీ బ్లాక్ ను సింగరేణి అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి సంస్థ మనుగడ సాగాలంటే సింగరేణిలో వేలాదిమంది ప్రభుత్వ ఉద్యోగులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో వేలాదిమందిపనిచేస్తున్నారని సింగరేణి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం ద్వారా రాబోయే కాలంలో ఉద్యోగులు ప్రమాదంలో పడతారని అదేవిధంగా స్థానిక యువతకు ఉపాధి లేకుండా పోతుందని వారు ఆందోళన వెలబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సత్తుపల్లి ఓసి త్రీ బ్లాక్ ను సింగరేణికి కేటాయించి సింగరేణి సంస్థను కాపాడాలని వారు కోరుతున్నారు. ఈ సమావేశంలో పి సూర్య ప్రకాష్ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సింగరేణి కాలనీ వర్కర్స్ యూనియన్, టి ఉపేంద్ర చారి ఫిట్ సెక్రెటరీ, మండల కార్యదర్శి బొగ్గు సుధాకర్, జి బాలసుబ్రమణ్యం, యాకూబ్ పాషా, దత్తం ప్రేమ్ కుమార్, రాజేష్ శ్రవణ కుమార్, నాగేశ్వరరావు, ఈ సుధాకర్ ,సామంత్ సలీం, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## మూడు వీల్ చైర్ ల వితర ణ



**పెనుబల్లి, జులై 31, ప్రభాతవా ర్త**

పెనుబల్లి మండలం రంగారావు బంజరు గ్రామానికి చెందిన నడవలేని స్థితిలో ఉన్న ముగ్గురు నిరుపేద వికలాంగుల గురించి తెలుసుకొని జోనేబోయిన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్టీ ను నడిపిస్తున్న మండాలపాడు గ్రామానికి చెందిన జోనేబోయిన అన్నపూర్ణ 20 వేల రూపాయలు విలువగల మూడు వీల్ చైర్ లను వితరణగా అందించారు. వీటిని వియం బంజరు యస్ఐ వెంకటేష్ శుక్రవారం గ్రామంలో వున్న వికలాంగులకు అందచేశారు. ఈ సందర్భంగా యస్ఐ మాట్లాడుతూ అన్నపూర్ణ ఒక వికలాంగురాలై అయ్యి వుండి కూడా తనకు వున్నదానిలో నిరుపేదల వికలాంగులు అని తెలిస్తే చాలు సాయం చేయడానికి వెనకాడదు అని, జోనెబోయిన చారిటబుల్ ద్వారా వీల్ చైర్ లు ట్రై సైకిల్స్ పంపిణి చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యడ్ల బంజర్ సర్పంచ్ రాజిన్ని రాంబాబు, అంగన్వాడీ టీచర్ తిరుపతమ్మ, నాని తదితరులు పాల్గొన్నారు.

## పాకల గూడెం లో వోల్టేజీ సమస్య పరిష్కారం...



**సత్తుపల్లి జులై 31 ప్రభాతవార్త**

సత్తుపల్లి మండల పరిధిలోని పాకల గూడెం గ్రామంలో విద్యుత్ లో వోల్టేజీ సమస్య మూలంగా గత కొన్ని రోజుల నుంచి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ చిన్న శెట్టి మాధవరావు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య కు స్పందించిన విద్యుత్ శాఖ గంగారం ఏఈ హనుమంతరావు, సంబంధిత అధికారులైనడిఈ రాములు ,ఏడిఈ ప్రసాద్ బాబు ,దృష్టికి తీసుకెళ్లి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు లో వేల్టేజీ సమస్య పరిష్కరించారు. పాకల గూడెం గ్రామంలో శుక్రవారం ఏఈహనుమంతరావు, లైన్మెన్లక్ష్మీనారాయణ సిబ్బందితో ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలుపు దల చేసి సిబ్బంది పనిచేసి లో వోల్టేజ్ సమస్య లేకుండా సింగల్ ఫేస్ 25 కే వై డి టి ఆర్ అమర్చి లో వోల్టేజ్ సమస్య లేకుండా చేశారు. విద్యుత్ శాఖ అధికారులు సకాలంలో స్పందించి లో వోల్టేజ్ సమస్య తీర్చినందుకు ప్రజలు, ఉపసర్పంచ్ చిన్న శెట్టి మాధవరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జేపసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు



**తల్లాడ జులై 31 :ప్రభాతవార్త**

వి బి జి రాంజీ పథకంలో రెండు దశాబ్దాల నుండి విధులు నిర్వహిస్తున్న నేటి వరకు పే స్కేల్ అమలు సే వా నియమాలు పదోన్నతులు ఉద్యోగ హక్కు లకు భద్రత కల్పించకపోవ దాన్ని నిరసిస్తూ జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పెన్డౌన్ షట్ డౌన్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ సిహెచ్ కోటయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ డి ఆర్ డి ఓ కొండపల్లి శ్రీరామ్ కు వినతి పత్రాలు సమర్పించారు జాతీయ ఉపాధి హామీ పథకంలో రెండు దశాబ్దాలు గా పనిచేయగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం విబి జి రాంజీ పథకం గా మార్చి తమ చేత వెట్టి చాకిరి చేయిస్తూ తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి మాత్రం ఒప్పుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత్యంతరం లేని పరిస్థితుల్లో జేపసీ ఆధ్వర్యంలో ప్రభుత్వా లు ఇచ్చిన హామీ అమలు చేయమని సమ్మెకు దిగడం జరుగుతుందని వెల్లడించారు 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఒక్కసారి కూడా ప్రమోషన్లు ఇవ్వకపోగా ఇచ్చిన హామీలను కూడా అమలు చేసే పరిస్థితుల్

## సత్తుపల్లి సింగరేణి ఏరియా జిఎం బదిలీ.....

**సత్తుపల్లి జూలై 31 ప్రభాతవార్త**

సత్తుపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ను






సింగరేణి సీఎం డి బుద్ధ ప్రకాష్ జ్యోతి కొత్తగూడెం కార్పొరేట్కు బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగూడెం కార్పొరేట్ లో విద్య విభాగంలో జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ వెంకటాచారిని సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న గనులలో అతి పెద్ద సత్తుపల్లి సింగరేణి ఏరియా గా కొనసాగుతుంది. నూతన సింగరేణి ఏరియాగా ఏర్పడిన తర్వాత తొలిసారిగా జనరల్ మేనేజర్ గా చింతల శ్రీనివాసును సింగరేణి సంస్థ నియమించడం జరిగింది. గత ఏడాది నవంబర్ నెలలో కొత్తగా ఏర్పడ్డ సత్తుపల్లి ఏరియాకు తొలిసారిగా జనరల్ మేనేజర్ గా చింతల శ్రీనివాస్ నునియమించారు. జిఎం గా శ్రీనివాస్ వచ్చి దాదాపు 9 నెలలు పూర్తి అయింది. నూతనంగా విధుల్లో చేరిన జిఎం శ్రీనివాస్ కిష్టారం సమీపంలో ఉద్యోగులకు ఏర్పాటు చేసిన క్వార్టర్స్ నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిర్మాణాల పూర్తి చేయించి ఇటీవల ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చే ప్రారంభించడం కూడా జరిగింది. ఆ కాలనీకి కావాల్సిన విద్యుత్ లైన్లను కూడా జిఎం కృషి ఫలితంగా ఏర్పాటు చేయగా ఆ క్వార్టర్స్లోకి ఇప్పటికే 50 పైగా ఉద్యోగులు చేరుకొని నివాసం ఉంటున్నారు. విధులు పట్ల నిబద్ధతతో ఉద్యోగులు కార్మిక సంఘం నాయకులతో ఐకమత్యంగా ఉంటూ బొగ్గు ఉత్పత్తిలో చురుకైన పాత్ర పోషించి ఏరియాలోని సంస్థ ఇచ్చిన టార్గెట్ ని నూటికి నూరు శాతం పూర్తిచేయడం జరిగింది. జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ రిటైర్మెంట్ కేవలం ఐదు నెలలు కాలమే ఉండగా ఇంతలోనే ఆకస్మికంగా కొత్తగూడెం కార్పొరేటుకు బదిలీ ఆదేశాలు రావడంతో కిందిస్థాయి ఉద్యోగులు, కార్మిక సంఘం నాయకులు ఈ బదిలీ ఆదేశాల పట్ల జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఏ ఉద్యోగ అయినా రిటైర్మెంట్ సమయం తక్కువ ఉన్నప్పుడు ఆ పిరియడ్పూర్తయ్యేంతవరకు ఆ ఉద్యోగిని డిస్టర్బ్ చేయరు, కానీ సింగరేణి సంస్థలో దీనికి భిన్నంగా ఈ జిఎం బదిలీ ఉత్తర్వులు రావడం తోఉద్యోగులే కాకుండా కార్మికులను, కార్మిక సంఘాల నాయకులను విస్మయానికి గురి చేసింది. కొత్త జిఎం గా వస్తున్న వెంకటాచారి సత్తుపల్లి ప్రాంతానికి పాత పరిచయం ఉన్నవారే. సత్తుపల్లి జెవిఆర్ఓసీలో 2012 నుంచి 2017 వరకు మేనేజర్ గా, తరువాత 2020 నుంచి 2023 వరకు జే వి ఆర్ ఓసిప్రాజెక్టు అధికారిగా ఎస్ వెంకటాచారి విధులు నిర్వహించి ఈ ప్రాంత వాసులకు సుపరిచితులుగా పేరుందినారు. ఇక్కడ నుంచి కొత్తగూడెం కార్పొరేట్కు ప్రమోషన్ మీదజనరల్ మేనేజర్ గా బదిలీ అయి వెళ్లారు. సింగరేణి సిఎండి బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాలు మేరకు తిరిగి పాత ప్రదేశమైన సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ గా ఎస్ వెంకటాచారి రానున్నారు.

## నేడు సింగరేణి జిఎం కార్యాలయం ముందు ఐఎన్టీయూసీ ధర్నా



**.. సత్తుపల్లి జులై 31 ప్రభాత వార్త**

మణుగూరు డిప్ సైడ్ బొగ్గు బ్లాక్ ను సింగరేణి కే కేటాయించాలి అని నేడు సింగరేణిలోని అన్ని ఏరియా లోని జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ఐఎన్ టియుసి నిర్వహించనున్న ధర్నా, నిరసన కార్యక్రమానికి సత్తుపల్లి ఏరియాలోని కార్మికులందరూ పెద్ద సంఖ్యలోహాజరైకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొత్తగూడెం సత్తుపల్లి ఇంచార్జ్ ఎండి రజాక్,ఐఎన్టియుసిసత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు లు శుక్రవారం పిలుపునిచ్చారు. సత్తుపల్లి జెవిఆర్ ఓసి లో సెకండ్ షిఫ్ట్ సందర్భంగా ఆగస్టు ఒకటో తేదీన నిర్వహించనున్న ధర్నా సంబంధించిన సన్నాహక సమావేశం కొత్తగూడెం, సత్తుపల్లి ఇన్చార్జి ఎండి రజాక్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వర రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పాల్గొని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, బ్రాంచ్ సెక్రటరీ నాగ ప్రకాష్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండేటి షడ్రక్ బాబు, జె వి ఆర్ ఓసీ పిట్ సెక్రటరీ సీతారామరాజు, సందీప్, దాసరి శ్రీనివాస్, అశోక్, ఇక్బాల్,దావుద్,నరేందర్,రాజు, నాగేశ్వరరావు, రమేష్, సకినాల సమ్మయ్య, కొమరయ్యతో పాటు ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీ

**తరిగొప్పుల, జూలై 31 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎంఈఓ, ప్రధానోపాధ్యాయురాలు ఎన్.జానకి ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం ఏకరూప దుస్తుల పంపిణీచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రామసర్పంచ్ అర్జులజ్యోతి, పంచాయతీ కార్యదర్శి రాంబాబు హాజరై మాట్లాడుతూ విద్యార్థినులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందజేయడంవల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమానత్వం పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గ్రామాలల్లో ని కార్యదర్శులు, పాలకవర్గం అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేయించాలి.**

**పారిశుద్ధ్యం పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు.**

**తిరుమలాయపాలెం ఎంపీడీవో షేక్.శిలార్. సాహెబ్ . తిరుమలాయపాలెం మండలం**

*ప్రభాతవార్త న్యూస్ జూలై 31 తిరుమలాయపాలెం*

మండలంలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న చిన్నా , చితిగా వర్షాలవలన గ్రామాల్లోని రోడ్లల్లో సైడు కాలువలల్లో మురుగు నీరు చేరి నిల్వ ఉండడంతో దోమలు , ఈగలు చేరి ప్రజలు నివసిస్తున్న ఆవాసాలల్లో కి వచ్చి దోమలు కుట్టడం వలన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ , జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున , ఈగలు వాలిన పదార్థాలు తినటం వలన డయేరియా వంటి అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ముందు జాగ్రత్త చర్యగా మండలంలోని 40 గ్రామ పంచాయతీలల్లోని గ్రామ పాలనా అధికారులు , గ్రామ పాలకవర్గం కలిసికట్టుగా పనిచేసి గ్రామాలల్లో ని రోడ్ల మీద, సైడ్ కాలువలల్లో , ప్రజల నివాసాల చుట్టూర మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలి , సైడ్ కాలువల్లో ఉన్నటువంటి పూడికను తీసివేసి నీరు సాఫీగా పోయేటట్లు చేయాలి, రోడ్లకు ఇరువైపులా బ్లీచింగ్ చేయాలి అదేవిధంగా రాత్రి సమయంలో దోమల నివారణ కొరకు ఫాగింగ్ చేయాలి , ప్రతి మంగళవారం శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజలకు అంటు వ్యాధుల పట్ల అవగాహన సదస్సులను నిర్వహించాలి. వారం రోజులకు ఒకసారి వాటర్ హెడ్ ట్యాంక్ ను శుభ్రంగా కడిగి బ్లీచింగ్ వేయాలని లేనిచో గ్రామ పాలనా అధికారులపై , పాలకవర్గంపై కఠిన చర్యలు తీసుకొనబడతాయని , 40 గ్రామ పంచాయతీల్లో చురుకుగా పారిశుద్య పనులు చేయాలని తెలియజేశారు.



# నీటి పారుదల అభివృద్ధి పనులు శర వేగంగా పూర్తి చేయాలి

**ఇరిగేషన్ డీఈఈ జె.పొట్టయ్య వెల్లడి**

*నేలకొండపల్లి, జూలై 31 ప్రభాతవార్త:*

నేలకొండపలి సబ్ డివిజన్ పరిధిలో నీటిపారుదల అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నీటిపారుదల నేలకొండపల్లి సబ్ డివిజన్ డీఈఈ జె.పొట్టయ్య వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని నీటిపారుదల సబ్ డివిజన్ కార్యాలయం నందు స్థానిక విలేకరులతో డిఈఈ జై. పొట్టయ్య మాట్లాడుతూ చెరువుమాధారంలో



రూ.40 లక్షలుతో తూముల వద్ద, ఆచార్లగూడెంలో కెనాల్ కల్వర్టుకు రూ.3.8 లక్షలు, ఆరెగూడెం కెనాల్ కు రూ.6.48 లక్షలు, బుద్దారం తూములు మరమ్మతులకు నిధులు పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. సబ్ డివిజన్ లో కొత్తగా చెరువుమాధారం 1,2 ఎత్తిపోతుల పథకంకు నిధులు మంజూరైన్నట్లు తెలిపారు. మొదటి పథకంకు రూ.3.82 లక్షలు,.రెండో పథకంకు రూ.3.33 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం, ఇరిగేషన్ లష్కర్స్, సిబ్బందితో డిఈఈ జే.పొట్టయ్య ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఈ పొట్టయ్య మాట్లాడుతూ కాలువ కట్టల పై చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని చెప్పారు. వర్షాలు సమృద్ధిగా పడితే నీరు వచ్చే అవకాశం ఉందన్నారు.అందుకు ముందే కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. మంగాపురంతండా మేజర్ కాలువ కట్ట పై ప్రతీ ఒక్కరూ సిబ్బంది షెడ్యూల్ ప్రకారం కంప చెట్లు తొలిగించే పనులు చేపట్టాలని ఆయన సూచించారు. విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. విధుల పట్ల నిరక్ష ్యంల్లి వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఏఈ లు నరేష్, రుత్విక్, సిబ్బంది పాల్గొన్నారు.

# బీఎస్పీ మండల అధ్యక్షునిగా షేక్ యాకుబ్ పాషా నియామకం.

**నియామక పత్రాన్ని అందజేసిన బుర్ర ఉపేందర్ , వెన్నబోయిన రమేష్.**

*తిరుమలాయపాలెం మండలం ప్రభాతవార్త న్యూస్ జూలై 31*

తిరుమలాయపాలెం మండల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షునిగా షేక్ యాకూబ్ పాషా ఏకగ్రీవంగా నియమితులయ్యారుతిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ మండల స్థాయి సమీక్షా సమావేశం పాలేరు అసెంబ్లీ కమిటీ అధ్యక్షులు వెన్నబోయిన రమేష్ యాదవ్ అధ్యక్షతన శుక్రవారం



నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో తిరుమలాయపాలెం మండల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షునిగా షేక్ నజీర్ పాషా ఏకగ్రీవంగా అధ్యక్ష పదవికి ఎన్నిక కావడం జరిగింది. ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు బుర్ర ఉపేందర్ సాహూ పాల్గొని బీఎస్పీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన షేక్ నజీర్ పాషా కి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ పాలేరు అసెంబ్లీ కమిటీ అధ్యక్షులు వెన్నబోయిన రమేష్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్రంలో , దేశంలో అధికారంలోకి వస్తే ఎస్సీ , ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రకుల పేదలకు న్యాయం జరుగుతదని. బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి రావాలంటే ఎస్సీలు, ఎస్టీలు , బీసీలు, మైనార్టీలు , అగ్రకుల పేదలు ఒకటై ఐక్యమత్యంతో ఉండి మన ఓట్లు మనమే వేసుకొని మన సీట్లలో మనమే కూర్చునే విధంగా ఐక్యతా భావంతో ముందుకునడుస్తూ ఆవిధంగా ప్రతిఒక్కరు పిడికిలి బిగించి బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తే మన బ్రతుకులు మన తలరాతలు మార్చుకోగలమని లేకపోతే ఎన్ని సంవత్సరాలైనా అగ్రకుల పెత్తందారీల చేతిలో మనం గుమస్తాలాగే మిగిలిపోతామని, మన బ్రతుకులు మార్చుకోలేమని, ఓట్లు మనవి సీట్లు వాళ్ళవి మనతో ఓట్లు వేయించుకొని గెలిచి అగ్రకుల పెత్తందారులు సీట్లలో కూర్చొని మనల్ని అణగదొక్కుతున్నటువంటి విషయాలు కొన్ని సంవత్సరాలుగా చూస్తున్నాం అలా కాకుండా ఓట్లు మనవే సీట్లు కూడా మనవే ఎందుకు కాకూడదనే నినాదంతో మన ఓట్లు మనమే వేసుకొని మన సీట్లలో మనమే కూర్చుని మన రాజ్యాంగాన్ని మనమే సుపరిపాలనగా ఏలుకుందామని ఆ దిశగా ప్రతి ఒక్కరు గ్రామ స్తాయి నుండి మండల స్థాయి నుండి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు అహర్నిశలు కష్టపడి బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావడానికి పని చేయాలని పని చేసుకుందామని బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల అధ్యక్ష పదవి కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు షేక్ నజీర్ పాషా మాట్లాడుతూ పార్టీ నామీద ఇంత పెద్ద అధ్యక్ష పదవిని నాకు కట్టబెట్టినందుకు పార్టీకి కట్టుబడి ఉంటానని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని పార్టీ నాకు అప్పజెప్పిన కార్యక్రమాలు అహర్నిశలు కష్టపడి విధి నిర్వహణలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని మండలంలో గ్రామ గ్రామానికి వెళ్లి గ్రామ కమిటీలు వేసి బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బహుజన సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు , పాలేరు ఇన్చార్జి నల్లగట్టు శంకర్, లాలు, నాగు రాజు , వెంకట్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సమస్యలు పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ కు రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు విజ్ఞప్తి**

*నేలకొండపల్లి, జూలై 31 ప్రభాతవార్త*

:గ్రామ పంచాయతీ లో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు శుక్రవారం ఖమ్మం లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను ఆయన కలెక్టర్ కు వివరించారు. అదే విధంగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పై నెలకొన్న వివాదం ను తెలియజేశారు. సమస్యను పరిష్కరించి భవన నిర్మాణంను వెంటనే చేపట్టేలా అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయగూడెం గ్రామ యువజన సంఘాల ప్రతినిధులు బోయిన నరసింహారావు, బోయిన కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.






# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలి

**ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ వెల్లడి**

*నేలకొండపల్లి, జూలై 31 ప్రభాతవార్త:*



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలని ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్కొలికపొంగు ఉప్పలమ్మ వెల్లడించారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని చెట్టుగా పెంచి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆచార్లగూడెం గ్రామం నందు ప్రజలకు ఆమె మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ మాట్లాడుతూ గ్రామాన్ని పచ్చదనంతో నింపాలనే లక్ష ్యంతో ప్రతి ఇంటికి మొక్కలను అందజేసి, వాటిని సంరక్షి ంచాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆచార్లగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శినాగేశ్వరరావు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి ఉద్యోగులు విధులు బహిష్కరించి నిరసన.

*.కూసుమంచి, జులై 31 (ప్రభాతవార్త ) :*

వీబీజీ రామ్ జీ ఉపాధి హామి పథకం కింద పనిచేస్తున్న ఉద్యోగులకు పే స్కేల్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఉద్యోగ సంఘం జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు కూసుమంచి మండలం ఉద్యోగులు పెన్‌డౌన్,



షట్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. శుక్రవారం ఉపాధి హామీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తూ, గ్రామీణాభివృద్ధి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ, తమకు తగిన వేతన శ్రేణి లేకపోవడం వల్ల ఉద్యోగులు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే వీబీజీ రామ్ జీ ఉపాధి హామి పథకం కింద పనిచేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను పరిశీలించి మంజూరు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించే వరకు శాంతియుతంగా తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని ఉద్యోగులు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఈసీ కరుణ, టెక్నికల్ అసిస్టెంట్ నరేష్, హరి నాయక్, భవాని, శ్రీనివాస్, రవికాంత్, ఉద్యోగులు తులసి పాల్గొన్నారు.

# పర్ణశాల వద్ద గోదావరి పరవళ్ళు

**దుమ్ముగూడెం పర్ణశాల వద్ద ఉగ్రరూపం దాల్చిన వరద ప్రవాహం**

**తూరుబాక సున్నం బట్టి గ్రామాల వద్ద ప్రధాన రహదారి పైకి చేరిన వరద నీరు**

**పర్ణశాలలో నీట మునిగిన సీతమ్మ వారి నార చీరల ప్రదేశం సీతమ్మ విగ్రహం**








దుమ్ముగూడెం ప్రభాతవార్త

గోదావరి ఎగువ ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద గోదావరి పరవళ్ళ తొక్కుతుంది పర్ణశాల దుమ్ముగూడెం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది వాయుగుండం ప్రభావంతో గోదావరి ఎగువ ప్రాంతాలైన చత్తీస్గఢ్ మధ్యప్రదేశ్ మహారాష్ట్ర తెలంగాణ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు వరద నీరు గోదావరి నదిలోకి చేరింది అలాగే చర్ల మండలం తాలి పేరు ప్రాజెక్టుకు భారీ వరద నీరు చేరడంతో ప్రాజెక్టు 22 గేట్లు వృక్తి వరద నీరును దిగువకు వదిలారు దీంతో గోదావరి ఉగ్రరూపం దాల్చింది భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 48 అడుగులకు చేరడంతో అధికారులు రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు దీంతో దుమ్ముగూడెం తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ సిఐ వెంకటప్పయ్యలు దుమ్ముగూడెం మండలంలోని గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజల్ని అప్రమత్తం చేశారు పర్ణశాల సున్నం బట్టి కాశీనగరం దుమ్ముగూడెం తూరుబాక తదితర గ్రామాలను సందర్శించి వరద పరిస్థితిని సమీక్షించారు.

**ప్రధాన రహదారి పైకి చేరిన వరద నీరు**

గోదావరి నీటిమట్టం అంతకంతకు పెరుగుతుండడంతో గోదావరి బ్యాక్ వాటర్ దుమ్ముగూడెం మండలం సున్నం పట్టి గ్రామం చుట్టూ చేరింది అలాగే భద్రాచలం చర్ల ప్రధాన రహదారి తూరుబాక బ్రిడ్జి సున్నం బట్టి గ్రామాల వద్ద ప్రధాన రహదారి పైకి వరద నీరు చేరింది దీంతో అధికారులు ఆ ప్రాంతాల్లో బారికేడ్లను ఏర్పాటు చేసి హెచ్చరికలు జారీ చేశారు.

**నీట మునిగిన సీతమ్మ వారి నారచీరల ప్రదేశం**

పర్ణశాల వద్ద గోదావరి నీటిమట్టం పెరగడంతో గోదావరి బ్యాక్ వాటర్ సీత వాగు ద్వారా సీతమ్మ నార చీరల ప్రదేశానికి చేరింది దీంతో నారచేరాల ప్రదేశం మొత్తం నీట మునిగింది నారా చంద్ర ప్రదేశంలో ఉన్న సీతమ్మ వారి నారచీరల రాతి ప్రదేశం శ్రీరాముని రాతి సింహాసనం తో పాటు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ఉన్న దుకాణాలు సైతం నీట మునిగాయి దీంతో అక్కడ ఉన్న దుకాణాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు పర్ణశాలకు వచ్చిన యాత్రికులు ఆ ప్రదేశాన్ని తిలకించకుండానే వెనుతిరిగారు ఇదిలా ఉండగా దుమ్ముగూడెం హెడ్ లాక్స్ వద్ద గోదావరి నీటిమట్టం శుక్రవారం సాయంత్రం 26.4 అడుగులకు చేరింది.

**అధికారులు అప్రమత్తం**

గోదావరి నీటిమట్టం పెరగడంతో భద్రాచలంలోని రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో దుమ్ముగూడెం మండల తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ సీఐ వెంకటప్పయ్యలు అప్రమత్తమయ్యారు నది పరివాహక ప్రాంతాన్ని సందర్శించి అక్కడ ప్రజలను అప్రమత్తం చేశారు అలాగే ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనడానికి సిద్ధమయ్యారు మంగువాయిబాడువా ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు అలాగే మండలానికి వచ్చిన భారీకేడ్లను నేత మునిగిన ప్రాం తాల వద్ద చేర్చారు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు.



**ఇసుక లారీలను దారి మళ్లింపు**

గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో చర్ల నుండి ఇసుక లోడుతో వెళ్తున్న లారీలను భద్రాచలం వైపుకు వెళ్లకుండా దారి మళ్ళించారు మండల పరిధిలోని తూరుబాక గ్రామం వద్ద ఇటీవల నిర్మించిన బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు గోదావరి వరద దాటికి బీటలు వాడడంతో ఇసుక లారీలను ములకపాడు మారాయి గూడెం ద్వారా భద్రాచలం పంపిస్తున్నారు

# సర్టిఫికెట్స్‌పై సందిగ్ధం.. పెండింగులో "రెగ్యులర్"

**స్థానికత సర్టిఫికెట్స్‌పై వైద్య ఉన్నతాధికారుల అనుమానాలు**

**సర్టిఫికెట్స్ పై సందిగ్ధం తో నకిలీని పక్కన పెట్టిన వైనం**

**జిల్లా అధికారులు అండదండలు..రాష్ట్రస్థాయిలో పనిచేయలేదా..??**

**కాసుల కక్కుర్తితో ఆంధ్రులకు అండగా నిలుస్తున్న బాబు ఎవరు..?**

**బయోమెట్రిక్ ముసుగులో ఇన్, అవుట్ మాయాజాలం**

**మెటర్నటీ సెలవులపై ఉన్నా వేతనం చెల్లింపులా..?**

**జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులనే పక్కదారి పట్టిస్తున్నది ఎవరు..??**

**నకిలీ స్థానికత సర్టిఫికెట్లపై జిల్లా విద్యాశాఖ అధికారి స్పందిస్తారా..?**

**నకిలీ వైద్యుడికి నకిలీ స్టడీ సర్టిఫికెట్స్ జారీ చేసిన పాఠశాల ఏది..?**

ఇల్లందు, జూలై 29, ప్రభాతవార్త

తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో స్థానిక అభ్యర్థులకు దక్కాల్సిన ఉద్యోగ అవకాశాలు స్థానికేతరులకు దక్కుతున్నాయనే ఆరోపణలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఓ వైద్యుడి స్థానికత ధ్రువపత్రాలు, స్టడీ సర్టిఫికెట్లపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వైద్య వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేరినట్లు సమాచారం.




**సర్టిఫికెట్లపై సందిగ్ధంతో నకిలీని పక్కన పెట్టిన వైనమా..?**

సమాచారం మేరకు, సంబంధిత వైద్యుడు తనను రెగ్యులర్ ఉద్యోగిగా పరిగణించాలని సమర్పించిన దరఖాస్తును ఉన్నతాధికారులు తాత్కాలికంగా పెండింగ్‌లో ఉంచినట్లు తెలుస్తోంది. స్థానికతను నిర్ధారించే స్టడీ సర్టిఫికెట్లపై స్పష్టత లేకపోవడమే ఇందుకు కారణమనే ప్రచారం జరుగుతోంది. ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని పలువురు కోరుతున్నారు.

**జిల్లా అధికారుల అండదండలా... రాష్ట్రస్థాయిలో పనిచేయలేదా..?**

ఈ వ్యవహారంలో జిల్లా స్థాయి కొందరు అధికారులు సహకరించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణల్లో ఎంతవరకు వాస్తవం ఉందన్నది అధికారిక విచారణ ద్వారానే తేలాల్సి ఉంది. రాష్ట్రస్థాయి అధికారులు ఈ అంశంపై దృష్టి సారిస్తారా లేదా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

**కాసుల కక్కుర్తితో స్థానికేతరులకు అండగా నిలుస్తున్న బాబు ఎవరు..?**

కొంతమంది అధికారుల అండదండలతో స్థానికత లేని అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలు పొందారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణల్లో ప్రస్తావనకు వస్తున్న వ్యక్తులు ఎవరు? వారికి సహకరించిన వారు ఎవరనే విషయాలపై సమగ్ర విచారణ జరపాలని ఉద్యోగ సంఘాలు, స్థానిక వైద్యులు కోరుతున్నట్లు సమాచారం.బయోమెట్రిక్ ముసుగులో ఇన్-అవుట్ మాయాజాలమా..?వైద్య సిబ్బంది హాజరు నమోదు విషయంలో కూడా బయోమెట్రిక్ వ్యవస్థ దుర్వినియోగం జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విధులకు హాజరుకాకపోయినా హాజరైనట్లు నమోదయ్యిందా? విధి నిర్వహణలో ఏవైనా అక్రమాలు జరిగాయా? అనే అంశాలపై కూడా విచారణ అవసరమని ఆసుపత్రి వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**మెటర్నిటీ సెలవుల్లోనూ వేతన చెల్లింపులా..?**

కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేసే ఉద్యోగికి వేతనంతో కూడిన మెటర్నిటీ సెలవులు మంజూరు చేశారనే ఆరోపణలు కూడా చర్చకు దారితీశాయి. ఇది నిబంధనలకు అనుగుణమేనా? లేక విధివిధానాలకు విరుద్ధంగా జరిగిందా? అనే విషయాన్ని ఆర్థిక, పరిపాలనా అధికారులు పరిశీలించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

**జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులనే పక్కదారి పట్టిస్తున్నది ఎవరు..?**

స్థానికత నిర్ధారణలో కీలకమైన స్టడీ సర్టిఫికెట్లు, పాఠశాల రికార్డులు, విద్యా ధ్రువపత్రాలపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక విచారణకు ఆదేశిస్తారా అనే ఆసక్తి నెలకొంది. అవసరమైతే సంబంధిత పాఠశాలల రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

**నకిలీ స్థానికత సర్టిఫికెట్లపై జిల్లా విద్యాశాఖ అధికారి స్పందిస్తారా..?**

స్థానికత నిర్ధారణకు ఆధారమైన స్టడీ సర్టిఫికెట్లు నిజమైనవేనా? వాటిని జారీ చేసిన విద్యాసంస్థ ఏది? ఆ రికార్డులు ప్రభుత్వ పత్రాలతో సరిపోతున్నాయా? అనే అంశాలపై జిల్లా విద్యాశాఖ అధికారుల స్పందన కోసం స్థానికులు ఎదురుచూస్తున్నారు.

**నకిలీ వైద్యుడికి నకిలీ స్టడీ సర్టిఫికెట్లు జారీ చేసిన పాఠశాల ఏది..?**

ఫిర్యాదుల్లో పేర్కొన్నట్లుగా స్టడీ సర్టిఫికెట్లు నకిలీవైతే, వాటిని తయారు చేసిన వారు ఎవరు? జారీ చేసిన విద్యాసంస్థ ఏది? సంబంధిత అధికారుల పాత్ర ఉందా? అనే అంశాలు విచారణలో తేలాల్సి ఉంది. నకిలీ ధ్రువపత్రాలు నిర్ధారణ అయితే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.జిల్లా కలెక్టర్, వైద్య విధాన పరిషత్ ఉన్నతాధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు, ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. విచారణ అనంతరం నిజానిజాలు వెలుగులోకి వస్తే ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు తెరపడే అవకాశం ఉంది.

# ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించాలి.

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 31:**

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు మంచికంటి భవన్ లో సీఐటీయు,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల మండల సదస్సు జె.రామలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సదస్సులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్,సిఐటీయు జిల్లా కోశాధికారి జి.పద్మ లు పాల్గొని ప్రసంగించారు.ఈ సదస్సు లో వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు.ప్రజల ఓట్లతో గెలిచి ప్రజా సంపదను దోచుకుంటున్న మోడీ ప్రభుత్వం కార్పోరేట్ సంస్థల ప్రయోజనం కోసం 29 కార్మిక




చట్టాలను మార్చిందన్నారు. కార్మిక చట్టాలను మార్చడం వల్ల ఎనిమిది గంటల పని హక్కు,ఉద్యోగ భద్రత,కనీస వేతన చట్టం, సంఘం పెట్టుకునే హక్కులను హరిస్తుందని విమర్శించారు.అదేవిదంగారైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని రైతులు కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర చట్టం చేయడం లేదని విమర్శించారు.దేశంలో ఉన్న రైతాంగానికి నష్టం కలిగించే విధంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నారని తెలిపారు.పత్తి, మొక్కజొన్న,పాడి ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి జరిగిన ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి గ్రామీణ పేదలకు తీవ్ర అన్యాయం చేసిందని,కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన వీబీజీరామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిదంగా నూతన విత్తన చట్టం, నూతన విద్యుత్ చట్టాలను తెచ్చి ప్రజలపై భారాలు మోపుతుందన్నారు.బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగష్టు 10వ తేదీన క్విట్ ఇండియా స్పూర్తితో జైల్ భరో కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు, రైతు సంఘం మండల కార్యదర్శి సాంబశివరావు, మండల నాయకులు అశోక్ రెడ్డి,రామలక్ష్మి,సరిత,రమణ,పూలమ్మ,ఉప్పలమ్మ, విజయలక్ష్మి,పద్మ, కనకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# 102 వాహనం ద్వారా గర్భిణీ లకు సేవలందించిన వైద్యబృందం

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 31;**

గోదావరి వరద ప్రవాహం పెరగటంతో రామ్ నగర్ గ్రామంలోకి వెళ్ళే రహదారిపై గోదావరి వరదనీరు చేరటంతో అధికారులు గ్రామస్థులను పునరావాస కేంద్రాలకు తరలించడానికి సత్వరమే చర్యలు చేపట్టారు.రామ్ నగర్ గ్రామం లోకి ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి వరద తో ముంపుకు గురవుతున్న సమాచారం తెలుసుకొని సంఘటన ప్రాంతానికి చేరుకొని ప్రత్యేక సేవలు అందిస్తున్న అశ్వాపురం తహశీల్దార్ సూర్య



ప్రకాష్ ఆర్ఐ లీలావతి ఆదేశాల మేరకు అశ్వాపురం ప్రాథమిక వైద్య శాఖ అధికారిని డాక్టర్ ఉమాదేవి రామ్ నగర్ గ్రామంలో ఇద్దరు గర్భిణీ లు మడకం లక్ష్మి,కుంజ నాగమణి ఉన్నారని తెలుసుకొని పీహెచ్ఎన్ పుష్పలత సూపర్వైజర్ శ్యామలత సద్గుణ వాణి ఏ.ఎన్.యం వెంకమ్మ ఆశాలు రమాదేవి, కృష్ణవేణి యం.ఎల్.హెచ్.పి ప్రియ వారి బృందం 102 వాహనాన్ని సిద్ధంగా ఉంచారు.గ్రామస్థులను విద్యార్థులను వాగు దాటించడంలో ప్రత్యేక సేవలు అందించారు.సత్వరమే స్పందించి 102 వాహనం ద్వారా గర్భిణీలను,విద్యార్థులను తరలించిన వైద్యాధికారిని ఉమాదేవి ని తహశీల్దార్ సూర్య ప్రకాష్,గ్రామస్థులు అభినందించారు.

# ఎస్సీ కాలనీలో కులాల షెడ్యూల్‌పై అవగాహన సదస్సు

**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో ఎస్సీ కాలనీలో శుక్రవారం గ్రామ సర్పంచ్ మంద కరుణ సమక్షంలో కులాల షెడ్యూల్, తెగలు (శీగి) హక్కులు, సంక్షేమ పథకాలు చట్టాలపై జిల్లా కలెక్టర్ దివాకర, టిఎస్ షెడ్యూల్ కులాల అధికారి జ్యోతి వారి ఆదేశాల మేరకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మణ్ షెడ్యూల్ కులాల అధికారి వెంకట్, మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో పొందుపరిచిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన హక్కులు, ప్రభుత్వ



సంక్షేమ పథకాల అర్హతలు, కుల ధ్రువీకరణ పత్రాల ప్రాముఖ్యత, ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం అమలు, వివక్షకు గురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై వివరంగా అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, తప్పుడు సమాచారం నమ్మకుండా అధికారులను సంప్రదించాలని సూచించారు. సదస్సులో ప్రజల సందేహాలకు సమాధానాలు ఇచ్చి, కులాల షెడ్యూల్‌కు సంబంధించిన పలు అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కె మురళి, జిపిఓ సుజాత ,వార్డ్ మెంబర్ ముత్తారపు రవి, మాజీ సర్పంచ్ కొమ్ము. కమలమ్మ, కళ్యాణపు నాగేశ్వరరావు, కంచర్ల బాబు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలచెరువు ఆయకట్టుకు ఖరీఫ్ కు నీలందించాలి.

**అ శ్వాపురం,ప్రభాతవార్త, జులై 31:**

తుమ్మల చెరువు ఆయకట్టు రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ కు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించాలని ఇరిగేషన్ శాఖ ఈఈ తెల్లం వెంకటేశ్వర్లు కు మొండికుంట, సీతారాం పురం గ్రామ పంచాయతీ సర్పంచ్ లు మద్రి సంధ్య,నక్క పిచ్చయ్య వినతి పత్రాన్ని అందజేశారు.ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు పడనందున తుమ్మలచెరువు కి నీరు రాకపోవడం వలన తుమ్మల చెరువు ఆయకట్టు రైతులు నార్లు పోసి సాగునీటి కోసం ఎదురు చూస్తున్నారని, ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున సీతారామ ప్రాజెక్టు కెనాల్ నుండి గోదావరి జలాలు ఇచ్చే అవకాశం ఉన్నందున సీతారామ కెనాల్ నుండి లేక మారెళ్ళ పాడు నుండి త్వరగా నీళ్లు ఇవ్వాలని రైతుల పక్షాన కోరారు.ఈ కార్యక్రమం



లో డిఈ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మద్రి మల్లారెడ్డి,ధైదా నారాయణరెడ్డి,బద్దం వెంకట రెడ్డి,ముద్దం సైదిరెడ్డి,మందడి అరుణాకర్ రెడ్డి,సంద్ర లక్ష్మణరావు రైతులు పాల్గొన్నారు.

# చెరువు తూము ప్లాట్‌ఫారమ్ చోరీ.

**పినపాక, ప్రభాత వార్త, జులై 31.**

మండల పరిధిలోని భూపాలపట్నం చెరువు వద్ద గుర్తుతెలియని వ్యక్తులు తూముకు అమర్చిన నట్లు, ప్లాట్‌ఫారమ్‌ను చోరీ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. చెరువు భద్రతపై గ్రామస్తులు,రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజా ఆస్తులను ధ్వంసం చేసి చోరీలకు పాల్పడుతున్న వారిపై



కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. ఘటనపై సంబంధిత శాఖ అధికారులు విచారణ చేపట్టి బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# వరద పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు.



**పినపాక, ప్రభాత వార్త, జులై 31.**

మండల పరిధిలోని టి కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గోదావరి వరద పరివాహక ప్రాంతాన్ని మండల అధికారులు శుక్రవారం పరిశీలించారు. తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి,ఎంపిడివో సంకీర్త్,ఎస్ఐ సురేష్ గోదావరి నీటి మట్టం, వరద పరిస్థితులు, లోతట్టు ప్రాంతాల పరిస్థితిని,స్వయంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వరద ముంపు ఉన్న ప్రాంతాల ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు.గ్రామ ప్రజలు గోదావరి ఒడ్డుకు వెళ్లకుండా, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే రెవెన్యూ, పోలీసు అధికారులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్,స్థానిక జిపిఓలు,సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయం.

**పినపాక, ప్రభాత వార్త, జూలై 31.**



అనారోగ్యం కారణంతో మరణించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు ఆ పార్టీ మండల నాయకులు పోలిశెట్టి సత్తిబాబు ఆర్థిక సహాయం అందజేశారు. ఏల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన పార్టీ నాయకుడు గోతం మనోజ్ బాబాయి గోతం శ్రీను అనారోగ్య కారణాలతో మృతి చెందారు,జగ్గారం గ్రామపంచాయతీ వెంకటేశ్వరపురం గ్రామానికి చెందిన గుంటుపల్లి బాబురావు మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు మృతుల కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారాల నిమిత్తం తన వంతు సహాయంగా బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.జగ్గారాం ఉపసర్పంచ్ గుమ్మడి అశోక్,ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ కు హాజరైన మున్సిపల్ పాలకవర్గం



**మధిర జూలై 31 ప్రభాతవార్త .**

.హైదరాబాదులోని ఈఎస్సీఐ లో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల పాలన, పట్టణాభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల, మున్సిపల్ పరిపాలనలో ఆధునిక విధానాలపై నిపుణులు అవగాహన కల్పించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం వైస్ చైర్మన్ కోన ధనకుమార్ మున్సిపల్ కౌన్సిలర్లు రమణ నాయక్, బెజ్జంరాజు, పిల్లి సునీత, బోడెపూడి రేవతి, గద్దల మాధురి, మోదుగు నాగలక్ష్మి, షేక్ రసీదున్, శ్రీపాలశెట్టి వెంకట్రావు, నకిరికంటి రాజేశ్వరి, ములకలపల్లి వినయ్ కుమార్, ఎన్నంశెట్టి వెంకట అప్పారావు, బొల్లెద్దు విజయకుమారి, ధారా నాగార్జున హాజరయ్యారు.శిక్షణలో పొందిన అనుభవాన్ని మధిర పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవల అందజేతలో వినియోగిస్తామని వారు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై సమరశంఖం పూరించాలి

**జెంజి ఉద్యమం చరిత్రలో ఒక మైలురాయి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

పాల్వంచ, జూలై 31 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు, మండలపట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా బాధ్యుల సమావేశం శుక్రవారం పాల్వంచలోని సిపిఐ కార్యాలయం ఖిసిఆర్ భవన్ఖిలో జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని పాలకులు అనుసరిస్తున్న విధానాల



వల్ల సామాన్య ప్రజలు, కార్మికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టడంలో, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంలో కేంద్రం విఫలమైందన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మిక హక్కులను పరిరక్షి ంచడంతో పాటు, ప్రజాస్వామ్య వ్యవస్థలో నమ్మకాన్ని పెంచేందుకు బ్యాలెట్ పేపర్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని స్పష్టం చేశారు. జంతర్ మంతర్ వద్ద యువత చేపట్టిన పోరాటం చారిత్రాత్మక విజయంగా ముగియడం ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్బంధాలకు బెదరకుండా, మొక్కవోని దీక్షతో ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడి తమ డిమాండ్లను సాధించుకున్న యువత పట్టుదలను ఆయన కొనియాడారు. దేశ యువత పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగిరాక తపలేదుని, జెంజి ఉద్యమం చరిత్రలో ఒక మైలురాయి అని అన్నారు. దళిత, ఆదివాసీలపై జరుగుతున్న అకృత్యాలు, దాడులను అరికట్టాలని, పేదలకు సార్వత్రిక విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్ర పరిధిలోని ఈ ప్రధాన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, వారిని చైతన్యపరచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 6 నుంచి 14 వరకు పార్టీ ఆధ్వర్యంలో ఖిప్రజా చైతన్య యాత్రలుఖి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 1న నిర్వహించే ఖిచలో ఢిల్లీఖి కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# అంగన్వాడీలో వేడుకగా తొలి ముద్ద..

**పౌష్టికాహారం అందించడమే ధ్యేయం**

**- కార్పొరేటర్ శ్రావణి**

సుజాతనగర్ జూలై 31 ప్రభాతవార్త

కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ దేగలమడుగు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల పోషణ, బాలికల సంరక్షణే ధ్యేయంగా రెండు ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి ముఖ్య అతిథిగా హాజరై అంగన్వాడీ చిన్నారులకు తొలి ముద్ద కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ముఖ్య సంకల్పమని తెలిపారు. చిన్నారులకు రోజువారీ అల్పాహారంగా పోషకాలతో కూడిన ఉప్మా, కిచిడీ వంటి రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాల్యం నుంచే సరైన పోషకాహారం అందడం వల్ల పిల్లలలో శారీరక, మానసిక వికాసం వేగంగా జరుగుతుందని అన్నారు. అనంతరం, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖిబేటీ బచావో బేటీ పడావోఖి కార్యక్రమంలో భాగంగా బేటీ జన్మోత్సవ్ వేడుకను నిర్వహించారు. ఆడపిల్లల్ని పుట్టనివ్వాలి వారిని ఉన్నతంగా ఎదగనివ్వాలి అనే నినాదంతో కార్పొరేటర్ శ్రావణి అంగన్వాడీ ప్రాంగణంలో మొక్కలు నాటారు. సమాజంలో ఆడపిల్ల పట్ల ఉన్న వివక్షను రూపుమాపి, వారి చదువు, సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సింగభూపాలెం సెక్టార్ సూపర్వైజర్ మాణిక్యమ్మ, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ సంతోషా రూప, జెండర్ స్పెషలిస్ట్ సౌజన్య, దేగలమడుగు పాఠశాల ఉపాధ్యాయురాలు లత, స్థానిక అంగన్వాడీ టీచర్లు, ఆయా సిబ్బంది పాల్గొన్నారు.



# నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ జిల్లా స్థాయి పోటీలు

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 31 ప్రభాతవార్త:



భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లాస్థాయిలో నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్.. అనే అంశం మీద 8 రకాల పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మినిస్ట్రేట్ బి. శివ నాయక్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ... యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వికసిత్ భారత్ సాధించడానికి యువత పాత్ర చాలా ముఖ్యమని తెలిపారు. యువత డ్రగ్ తీసుకోవడంలో భద్రాచలం ముందు ఉందని, అందులోనూ చత్తీస్గఢ్ బార్డర్ దగ్గర ఉండడంతో యువత అనేది చేజారిపోతుందని వారికి సరైన అవగాహన లేకపోవడంతో చదువుకోకుండా వారు తప్పుదారి పడుతున్నారని, నా దగ్గర వచ్చే కేసులో ఎక్కువగా యూత్ ఉన్నారు. యువత మీద ఒకసారి పోలీస్ కేస్ పడితే వారికి ప్రభుత్వ ఉద్యోగాలు మరియు వేరే దేశాలకు వెళ్లే అవకాశాలు కోల్పోతారు, మన భారతదేశం భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కవిత్వము, పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, ఉపన్యాస పోటీలు, గ్రూపు డాన్స్, గ్రూప్ సాంగ్, షార్ట్ ఫిలిం లేదా రీల్, స్కిట్ పోటీలు నిర్వహించి గెలుపొందిన యువతకు బహుమతులు అందజేశారు. ఈ జిల్లా స్థాయి పోటీలలో మొదటి బహుమతి సాధించిన వారు పెయింటింగ్ పి. అనూష, షార్ట్ ఫిలిం/రీల్స్ బి. రమ్య, కవిత రచన జి.




అక్షయ, స్లోగన్ రైటింగ్ ఇ. కళ్యాణి, ఉపన్యాస పోటీలు బి. పద్మావతి, నాటకం కె. స్రవంతి అండ్ టీం, గ్రూప్ డాన్స్ సిహెచ్. నీలిమ అండ్ టీం , గ్రూప్ సాంగ్ పి. ధన్మిక అండ్ టీం. ఈ జిల్లా స్థాయి పోటీలలో మొదటి బహుమతి సాధించిన వారు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి వెంకట రాంబాబు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మినిస్ట్రేట్ బి. శివ నాయక్, ప్రొఫెసర్ జాన్ మిల్టన్ ప్రిన్సిపాల్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ భద్రాచలం, డాక్టర్ వేముల కామేశ్వరరావు ఎన్ ఎస్ ఎస్ డిస్ట్రిక్ట్ కన్వీనర్, మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి ఎం.వెంకట్ రాంబాబు, జాగృతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ షారుఖ్ ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రైతాంగానికి సీతారామ జలాలు దక్కాలి

**పెండింగ్ పోడుపట్టాలు, పేదలకు ఇండ్లు దక్కేవరకు పోరాడుతాం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

పాల్వంచ, జూలై 31 ప్రభాతవార్త:



సీతారామ, సీతమ్మధార ప్రాజెక్టుల ద్వారా జిల్లా రైతాంగానికి సాగు జలాలు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. పాల్వంచలోని ఖిసిఆర్ భవన్ఖిలో శుక్రవారం జిల్లా కార్యవర్గ సభ్యులు, మండలపట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏళ్లు గడుస్తున్నా అర్హులైన రైతులకు పోడు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం తగదన్నారు. నిరుపేదలకు ఇళ్లు, స్థలాలు కేటాయించడంలో తీవ్ర వైఫల్యం చెందిందని, ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. పాల్వంచలో 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాటి ప్రసాద్, సరిరెడ్డి పుల్లారెడ్డి, సలీం, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, మున్నా లక్ష్మీ మ్రకుమారి, అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కంచర్ల జమలయ్య, రేసు ఎల్లయ్య, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, దేవరకొండ శంకర్, ఖీరీ ఫహీం, మువ్వ వెంకటేశ్వర్లు, మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులర్పించిన ఉద్యమకారులు

చంద్రుగొండ,ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారులు ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి ఉద్యమకారులు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం చంద్రుగొండ మండల కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం జేఏసీ చంద్రుగొండ, , మండల ఆధ్వర్యంలో చంద్రుగొండ ప్రధాన సెంటర్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం దిమ్మె వద్ద సంతాప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, సుదర్శన్ రెడ్డి అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొని, ఘనంగా నివాళులర్పించారు ముందుగా రెండు నిమిషాలు మోనం పాటించి, జోహార్ పెద్ది సుదర్శన్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. తెలంగాణ స్వారాష్ట్ర ఉద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి స్వరాష్ట్రం సాధించుకోవడంలో ఆయన ప్రదర్శించిన ప్రతిభ అమోఘం అన్నారు. నేడు యుక్త వయసులోనే గుండెపోటుకు గురై మరణించడం తమను తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు గాదె లింగయ్య, షేక్ జాఫర్, ఉద్యమకారులు ఎస్కే ఉమర్, గుగులోతు కృష్ణ, గుగులోతు రమేష్, ఆకుల శ్రీనివాస్, సుంకర రామారావు, బడికల శ్రావణ్ కుమార్, అంచ య్యాకయ్య, శ్రీరాం రమేష్, సేవియా, అంచ కృష్ణ, ఎస్కే అన్వర్, ఎస్కే అబ్బాస్ అలీ, మహ్మద్ నాబీద్ హుస్సేన్, ఎస్కే ముస్తఫా, అల్లా బక్షు, తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో ఫార్మసీ సిబ్బందిపై దాడి

**నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సిబ్బంది డిమాండ్**

కొత్తగూడెం, జూలై 31 ప్రభాతవార్త:



సింగరేణి మెయిన్ హాస్పిటల్ సెంట్రల్ ఫార్మసీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులపై జరిగిన దాడిని ఆసుపత్రి సిబ్బంది తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు సంబంధించి ఎండీ వసీంఖాన్, జేఎంఈటీ, పద్మావతి ఖనిపై కఠిన క్రమశిక్షణా, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆసుపత్రి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం... జూలై 30 సాయంత్రం విధులు నిర్వహిస్తున్న సమయంలో సంబంధిత ఉద్యోగి ఫార్మసీ సిబ్బందితో వాగ్వాదానికి దిగడమే కాకుండా, దుర్భాషలాడుతూ భౌతిక దాడికి ప్రయత్నించారు. అనంతరం క్యూలో ఉన్న రోగులు, వారి సహాయకుల పట్ల కూడా దురుసుగా ప్రవర్తించారు. ఈ ఘటనలో ఫార్మసీ కౌంటర్ గ్లాస్ ధ్వంసం కావడంతో పాటు, అక్కడ మందులు తీసుకుంటున్న ఒక వ్యక్తికి గాయాలు కాగా, ఆసుపత్రి ఆస్తులకు కూడా నష్టం వాటిల్లింది. ఆసుపత్రి వంటి అత్యవసర వైద్య సేవలు అందించే ప్రదేశాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల భద్రతను కాపాడడం యాజమాన్యం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, స్టాఫ్ నర్స్ లు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫిజియోథెరపిస్టులు, వాడు అసిస్టెంట్లు, హాస్పిటల్ ఇతర ఉద్యోగస్తులు తదితరులు అనగా డాక్టర్ ఆనం సుధాకర్, డాక్టర్ సతీష్, డాక్టర్ విజయ్ కుమార్,యం. నిర్మల,పి. మాధవ నాయక్, కేవీ ప్రకాష్, అజ్మీర వెంకటేశ్వర్లు, కృష్ణవేణి, ఉమాదేవి, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## కలిసి ఆడదాం... కలిసి పోరాడదాం... కలిసి గెలుద్దాం"

**నేటి నుంచి ఫ్రెండ్షిప్ డే కప్**

**ఆగస్ట్ 2026 సర్వం సిద్ధం చేసిన నిర్వాహకులు**

కొత్తగూడెం టౌన్, జూలై 31 ప్రభాతవార్త:



ఫ్రెండ్షిప్ డే కప్ ఆగస్ట్ 2026 పోటీలను శనివారం నుంచి నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు తెలిపారు. "కలిసి ఆడదాం... కలిసి పోరాడదాం... కలిసి గెలుద్దాం" అనే నినాదంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీల వివరాలు వెల్లడించారు. ప్రతి జట్టు క్రమశిక్షణ, సమయపాలనకు కెప్టెన్ పూర్తి బాధ్యత వహించాలని, మ్యాచ్ సమయంలో ఏదైనా సమస్య వస్తే కెప్టెన్ లేదా వైస్ కెప్టెన్ మాత్రమే మాట్లాడాలని, ప్రతి మ్యాచ్ ప్రారంభానికి 30 నిమిషాల ముందు జట్టుతో కలిసి గ్రౌండ్‌కు రావాలని, ప్రతి ఆటగాడు షూ, ట్రాక్ ప్యాంట్, టీషర్ట్ ధరించడం తప్పనిసరి అన్నాడు. మొదటి రౌండ్ 01082026, శనివారం1. ఉదయం 7 గంటలకు శేఖర్ రెడ్డి ఫ్రెండ్స్ 11 వర్సెస్ పుష్పరాజ్ 112. ఉదయం 9 గంటలకు నరేష్ 12 ఆర్మీ అవెంజర్స్ వర్సెస్ అలీ 113. ఉదయం 10:30 గంటలకు రాయుడు 11 వర్సెస్ నాగరాజు ఫైటర్స్4. మధ్యాహ్నం 12 గంటలకు రఫీ ఎంసీసీ 11 వర్సెస్ ఓజి రమేష్ 11 జట్లు తలపడతాయి. రెండవ రౌండ్ 01082026, శనివారం 5. మధ్యాహ్నం 1:30 గంటలకు పూల్ఏ: మొదటి రౌండ్ గెలిచిన జట్టు వర్సెస్ మొదటి రౌండ్ 2వ మ్యాచ్ ఓడిన జట్టు6. మధ్యాహ్నం 3 గంటలకు పూల్‌బి: మొదటి రౌండ్ గెలిచిన జట్టు వర్సెస్ మొదటి రౌండ్ 2వ మ్యాచ్ ఓడిన జట్టుమూడవ రౌండ్ 02082026, ఆదివారం7. ఉదయం 7 గంటలకు పూల్ఏ: రెండవ రౌండ్ గెలిచిన జట్టు వర్సెస్ మొదటి రౌండ్ 1వ మ్యాచ్ ఓడిన జట్టు8. ఉదయం 9 గంటలకు పూల్ బీ : రెండవ రౌండ్ గెలిచిన జట్టు వర్సెస్ మొదటి రౌండ్ 1వ మ్యాచ్ ఓడిన జట్టుసెమీ ఫైనల్స్ 02082026, ఆదివారం9. ఉదయం 10:30 గంటలకు సెమీ ఫైనల్1: పూల్ఏ అత్యధిక రన్ రేట్ వర్సెస్ పూల్‌బీ తక్కువ రన్ రేట్10. మధ్యాహ్నం 12 గంటలకు సెమీ ఫైనల్ 2: పూల్‌బీ అత్యధిక రన్ రేట్ వర్సెస్ పూల్ఏ తక్కువ రన్ రేట్గ్రాండ్ ఫైనల్ 02082026, ఆదివారం..11. మధ్యాహ్నం 1:30 గంటలకు ఫైనల్ మ్యాచ్మరింత సమాచారం కోసం నిర్వాహకులు...1. పుష్పరాజ్ 79897138782. భాను 80082280573. రఫీ 99485881384. మధు 98497901555. నరేష్ చౌదరి 83096644046. వసీం (అప్పి) 90149029017. గౌస్ 9381245771 నుంబర్లకు సంప్రదించాలని కోరారు.

## తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో జీఎంకు సన్మానం

రుద్రంపూర్, జూలై 31 ప్రభాతవార్త:



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలం రాజు పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగినది. జిఎం 38 సంవత్సరాలు సుదీర్ఘంగా ,సింగరేణి సంస్థలో సేవలందించి , ఎందరో స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో టీబీజీకే చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ , ఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య, టీబీజీకే సెంట్రల్ కమిటీ నాయకులు గిన్నారపు మహేందర్, ఫిట్ సెక్రటరీ నమిల్ల వెంకటేశ్వర్లు,గోల్కొండ నవీన్, కిష్టారం పిట్ సెక్రటరీ కే ఆంజనేయులు,దివ్య, అనుదీప్, ఎన్ శంకర్, దేవ్ సింగ్ ,కిరణ్ కుమార్ ,గంధమల్ల దుర్గ, గణపాక,అన్వర్ పాషా , తిరుపతి ,విద్యాసాగర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## భూసేకరణ సర్వేను వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 31:



సీతారామ డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణాల కోసం చేపడుతున్న భూసేకరణ సర్వేను వేగవంతం చేయాలని భద్రాద్రి జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. మండల పరిధిలోని పాపకొల్లు రెవెన్యూ రాజారావుపేట గ్రామ సమీపంలో యంత్రాంగం నిర్వహిస్తున్న సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాపకొల్లు, రాజారావుపేట గ్రామాలకు చెందిన పలువురు రైతులు అదనపు కలెక్టర్ ను కలిశారు. కాలువల నిర్మాణంతో తాము విలువైన భూములను కోల్పోతున్నామని, గతం కంటే ఎక్కువ పరిహారం ఇప్పించాలని కోరారు. ఈ భూములే జీవనాధారమని తెలిపారు. సర్వే సిబ్బందికి రైతులు పహకరించాలని, భూసేకరణ అనంతరం గ్రామసభలను ఏర్పాటు చేసి పరిహారం గురించి రైతులతో చర్చించడం జరుగుతుందని ఆయన రైతులకు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అన్యాయం జరగకుండా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇంజనీర్ మణిదీప్, జీపీఓ చాంద్ మీరా, సర్వేయర్లు పాల్గొన్నారు.

## శివాలయ పునఃనిర్మాణానికి రూ.50,116 విరాళం

**పల్లపోతు శ్రీనివాసు-కవితా లక్ష్మి దంపతుల సాయం**

కొత్తగూడెం టౌన్, జూలై 31 ప్రభాతవార్త:పట్టణంలోని శ్రీ పాండురంగ భజన మందిరం ప్రాంగణంలో ఉన్న శ్రీ పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామివారి శివాలయ పునఃనిర్మాణం, జీర్ణోద్ధరణ, శ్రావణ మాసంలో నిర్వహించనున్న పునఃప్రతిష్ఠ



కార్యక్రమానికి పల్లపోతు శ్రీనివాసు (వాసు)-కవితా లక్ష్మి ్మ దంపతులు తమ వంతు సహాయాన్ని అందించారు. కవితా లక్ష్మి ్మ పుట్టినరోజు సందర్భంగా రూ.50,116 విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. అలాగే శ్రావణ మాసంలో జరిగే పునఃప్రతిష్ఠ మహోత్సవానికి మరింత ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. పల్లపోతు శ్రీనివాసు (వాసు) వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్, డిస్ట్రిక్ట్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారిగా సేవలందిస్తూ సామాజిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతృత్వాన్ని అభినందిస్తూ, శ్రీ రామలింగేశ్వర స్వామివారి అనుగ్రహం దంపతులు, వారి కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సత్యభామ, పల్లపోతు ప్రసాద్, లగడపాటి రమేష్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, నిరంజన్, పబ్బతి శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సామాజిక బాధ్యతలో మరో ముందడుగు

**రామవరం గణేష్ చమన్‌లో వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభించిన జీఎం**

రుద్రంపూర్, జూలై 31 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా మరో ప్రజాహిత కార్యక్రమాన్ని చేపట్టింది. కొత్తగూడెం పట్టణంలోని రామవరం గణేష్ చమన్‌లో సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్మించిన 400 మీటర్ల వాకింగ్ ట్రాక్‌ను శుక్రవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జీఎం ఎం. షాలెం రాజు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. నిత్య జీవితంలో వాకింగ్‌ను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇటువంటి సదుపాయాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ వాకింగ్ ట్రాక్ ద్వారా ఉదయం, సాయంత్రం వేళల్లో స్థానిక ప్రజలు, యువత, మహిళలు, వృద్ధులు సురక్షి తంగా నడక నిర్వహించి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనలో సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.కె.సి.ఎం ప్రాజెక్టు అధికారి నరసింహారావు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్ రావు, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎస్వో టు జీఎం ఎం. గోవిందరావు, సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, ఏజీఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ, కె. రాజారాం, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, డీజీఎం (ఈ!!ఎం) ఏరియా వర్క్‌షాప్ క్రిస్టోఫర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ మజ్జి మురళి, వివిధ విభాగాల అధికారులు, సింగరేణి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పేదల ఇళ్ల స్థలాలపై ఫారెస్ట్ ట్రెంచ్‌లు ఆపాలి....!

**మూకమామిడిలో గ్రామస్తులు, ప్రజా సంఘాల ఆందోళన**

ములకలపల్లి జులై 31ప్రభాతవార్త :

ఇళ్ల స్థలాల కోసం గ్రామస్తులు సిద్ధం చేసుకున్న భూమిలో అటవీ శాఖ అధికారులు ట్రెంచ్ తవ్వడాన్ని నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మూకమామిడి పంచాయతీ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే...మూకమామిడి పంచాయతీ పరిధిలోని సాయిరాంపురం శివారు శివాలయం గుడి వద్ద ఖాళీగా ఉన్న భూమిని, ఇళ్లు లేని పేదల కోసం గ్రామస్తులు కొంతకాలం క్రితం శుభ్రం చేసుకున్నారు. గ్రామంలో ఇళ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఈ భూమిలోనే స్థలాలు కేటాయించాలని వారు చాలా కాలంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అయితే, గురువారం అటవీ శాఖ అధికారులు సిబ్బందితో వచ్చి ఆ స్థలంలో ట్రెంచ్ తవ్వడం ప్రారంభించారు. శుక్రవారం కూడా పనులు కొనసాగిస్తుండటంతో విషయం తెలుసుకున్న గ్రామస్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. పేదలకు నివాస స్థలాలు ఇవ్వకుండా అటవీ శాఖ అధికారులు ఇలా ట్రెంచ్ తవ్వడం సరికాదని మండిపడ్డారు. మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు: విషయం తెలుసుకున్న పలు రాజకీయ పార్టీల నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులకు మద్దతు తెలిపారు. పేదల హక్కుల సాధన కోసం క్షేత్రస్థాయిలో పోరాడతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు అటవీ శాఖ పనులను నిలిపివేయాలని, అధికారులు వెంటనే స్పందించి ఉన్నతాధికారులకు స్పష్టమైన నివేదిక పంపాలని నాయకులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు.



## ఏకగ్రీవంగా నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక

ఆళ్లపల్లి జులై 31 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా శుక్రవారం ఎన్నుకోవడం జరిగింది ప్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఊకే కిషోర్ బాబు,( సాక్ష్య యం) ఉపాధ్యక్షుడిగా కొమరం వెంకటకృష్ణ (నవభూమి)కార్యదర్శిగా తాళ్లపల్లి రవికుమార్(జనం సాక్షి ) కోశాధికారిగా కాసబోయిన వెంకటేశ్వర్లు (వార్త) కమిటీ సభ్యులుగా తెలంగాణ పత్రిక యాసారపు సాగర్, మెట్రో కొమరం సతీష్, మన భద్రాద్రి కోరకొప్పుల సాగర్, ఈ మాట చామకూరి అన్వేష్, నినాదం ఊకే భద్రు, ప్రజా దర్బార్ పాయం పురుషోత్తం నూతనంగా ఎన్నుకోవడం ఏకగ్రీవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రెస్ కమిటీ అధ్యక్షులుగా చేసినందుకు నాపై ఉంచిన బాధ్యతను ప్రతి అక్షరాన్ని ప్రజల కోసం ప్రజల గొంతుకగా మారుస్తూ నిత్యం నిజాయితీగల వార్తలు కథనాలతో ముందుకు తీసుకువెళ్తానని పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి, మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు

## ప్రభుత్వ, సింగరేణి భూములను రక్షించాలి:

**జలాల్**

కొత్తగూడెం టౌన్, జులై 31 ప్రభాతవార్త:



కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ, సింగరేణి భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి జలాల్ ఆరోపించారు. అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆక్రమణలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 29వ డివిజన్‌లో హిందూ స్మశానవాటిక ఎదురుగా ఉన్న స్థలంపై వచ్చిన ఆక్రమణ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాలను రక్షి ంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ఆక్రమణదారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## సింగరేణి ఉద్యోగి మున్నికి ఘన సన్మానం



రుద్రంపూర్, జులై 31 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్‌లో జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన మున్ని పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం సివిల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఏజీఎం రామకృష్ణ సమక్షంలో ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అధికారు లు, ఐఎన్‌టీయూసీ నాయకులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

## మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణికే కేటాయించాలి:

**నేడు జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా**

రుద్రంపూర్, జులై 31 ప్రభాతవార్త:సింగరేణి సంస్థకు మణుగూరు డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 1న మధ్యాహ్నం 3 గంటలకు సింగరేణి వ్యాప్తంగా జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ తెలిపారు. ఈ సందర్భంగా పీవీకే5 ఇంక్లైన్, వీకే కోల్ మైన్స్, సివిల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులను కలిసి ధర్నాలో భారీ సంఖ్యలో పాల్గొనాలని నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

### 7 లక్షల రూపాయల బంగారం పోయి

# ఏడు రోజులు గడుస్తున్న పట్టించుకోని పోలీసులు

**మండలంలో దొంగతనాలను అరికట్టడంలో పోలీసులు పూర్తిగా విఫలం అంటూ ఆరోపణలు**

**బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటూ ఆరోపణలు**

**చంద్రుగొండ లో పోలీసులు ఉన్నట్లు..... లేనట్లా అంటూ బహిరంగ ఆరోపణలు**

**ఎస్పీ.... మండలంపై చూపు పడితే తప్ప మారని మండల పోలీసులు**

చంద్రుగొండ ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రోజు రోజుకి పెరుగుతున్న దొంగతనాలను చూస్తే మండలంలోని పోలీసులు ఉన్నట్లు లేనట్లా అంటూ మండల ప్రజలు పలువురు బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు కనీసం ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదంటూ వస్తున్న ఆరోపణలు మండల కేంద్రంలోని చర్చనీయంగా మారింది. చంద్రుగొండ మండలంలోని దామాపు రెండు సంవత్సరాల నుండి మండలంలోని నేరాలను అరికట్టడంలో స్థానిక పోలీసులు పూర్తిగా విఫలమైనట్లు వస్తున్న ఆరోపణలు నిజమే అనేదానికి రోజురోజుకి మండలంలో జరుగుతున్న దొంగతనాలు తీవ్ర స్థాయికి చేరి అక్కడ... ఇక్కడ ....అని తేడా లేకుండా మండలంలో ఏ మారుమూలనైనా రాత్రి అయినా పగలైనా సరే దొంగతనాలు యదేచ్ఛగా ఇళ్లల్లో కోళ్ల నుండి వరి పొలాలలో మోటర్లు వ్యవసాయ పనిముట్లు మరియు మోటార్ సైకిల్ ట్రాన్స్ఫార్మర్లలో రాగి వైర్లు ఆఖరికి పోలీస్ స్టేషన్ ముందే ఉన్న ఓ ఫౌండరీ షాప్ లో కూడా ఐరన్ సామాన్లు ఇలా చెప్పుకుంట పోతే ఎన్నో చేస్తూ రాత్రులే కాక పట్టపగులే ఇళ్లను లూటీ చేస్తున్న ఘటనలు మండలంలో కోకొల్లగా వెలుగులోనికి వస్తున్నాయి పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేసిన స్పందించటం



లేదంటూ పలువురు బాధితులు బహిరంగ ఆరోపణ చేస్తున్నారు మరికొందరైతే మండలంలో పోలీసులు ఉన్నట్లు..... లేనట్లా అంటూ చేస్తున్న ఆరోపణలు మండలంలో దుమారం లేపుతుంది......ఈ రెండు సంవత్సరాల కాలంలో పదుల సంఖ్యలో దొంగతనాలు జరిగినస్థానిక పోలీసులు ఏ ఒక్కటి కూడా రికవరి చేయకపోవడమే నిదర్శనం అని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. అందులోని భాగగానే చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలోని నూతలపాటి రమాదేవి అనే మహిళ ఇంట్లో సుమారు 7 లక్షల రూపాయలు విలువచేసే బంగారం వెండి ఆభరణాలు పోయినట్లు గుర్తించి గత నెల 28న ఫిర్యాదు చేసిన కనీసం స్పందించకపోవడం పోలీసులపై ప్రజలకు నమ్మకం పోయిందని బాధితురాలు రమాదేవి ఆవేదన వ్యక్తం చేసినారు.బాధితురాలు తెలిపిన వివరాలు ప్రకారం తమ కూతురు డెలివరీ కోసం జూలై బంజర్ లో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమయంలో తమ కుమారుడు ఒక్కడే ఇంట్లో ఉంటూ పొలం పనులకు వెళ్లేవాడు రాత్రి ఇంట్లో ఉంటూ పగలు పనులకు వెళ్ళగా ఇంట్లో ఓ బ్యాగులో దాచిన పర్సులో ఉన్న నాలుగు తులాల బంగారం అదేవిధంగా 25. తులాలు వెండి ఉన్న వస్తువులను పట్టపగలే ఇంట్లో ప్రవేశించి గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు 28న స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీసులు అసలే పట్టించుకోవడంలేదని తెలిపారు. పోలీస్ స్టేషన్ కి వెళ్లి అడిగితే మంత్రి పర్యటన 30న ఉంది ఆ తర్వాత ఆలోచిస్తాం అని అన్నారే తప్ప ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదనితెలిపారు.ఇది ఇలా ఉండగా అదే గ్రామంలో పలుమార్లు దొంగతనాలు చేసి గ్రామస్తులుకు అడ్డంగా దొరికిపోయిన ఘటనలు పోలీసులకు తెలిసిన కూడా దొంగలను పట్టించుకోపోవడంతో గ్రామస్తుల సమక్షంలోనే దొంగలకు జరిమానాలు విధించినట్లు తెలుస్తుంది.

**పోలీసులు అసలే పట్టించుకోవడం లేదు సతీష్ ..........**



సుమారు 7 లక్షల రూపాయలకు పైగా వెండి బంగారు ఆభరణాలు పోయినా యని ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్న కనీసం కనికరం కూడా లేకుండా పోయింది. పోలీసులని అడిగితే మంత్రి పర్యటన ఉంది అని సాకు చెప్పారు అయిపోయి కూడా రెండు రోజులు గడిచిన కనీసం ఇంటికి ఇప్పటివరకు వచ్చి పరిశీలించకపోవడం చూస్తే పోలీసుల పనితీరు అర్థమవుతుందని అన్నారు.మండలంలో పోలీసులు ఉన్నట్ల లేనట్ల తెలియడం లేదుమండలంలో పోలీసులు ఉన్నట్ల లేనట్ల తెలియడం లేదన్నారు మా గ్రామంలో నూతలపాటి రమాదేవి అనే మహిళా ఇంట్లో దొంగలు పడ్డారు సుమారు 7 లక్షలకు పైగా బంగారు మరియు వెండి. ఆభరణాలు పోయి పోలీస్ స్టేషన్లో కేసు పెట్టి రోజులు గడుస్తున్న ఎలాంటి స్పందన లేదు అంటే మండలంలో పోలీసులు ఉన్నట్ల లేనట్ల అర్థం కావట్లేదన్నారు అందువల్లనే మండలంలో దొంగతనాలు విపరీతంగా పెరిగాయని అన్నారు.

**ఎస్పీ స్పందించకపోతే ఎస్పీకి ఫిర్యాదు చేస్తాము....రామకృష్ణ.........**



ఇంట్లో దొంగతనం జరిగింది అని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి నా స్థానిక ఎస్పై ఇంతవరకు పట్టించుకోవడం లేదన్నారు లక్షల రూపాయలు బంగారం పోయిన ఇంతవరకు ఎస్ఐ స్పందించకపోవడం తో స్నేహితుడు ద్వారా సీఐ కి ఫోన్ చేపిస్తే పంపిస్తామన్నారు తప్ప ఇంతవరకు పంపించలేదు ఇచ్చిందకా గ్యారెంటీ లేదు అంటూ తెలిపారు ఇలానే ఉంటే ఎస్పీ కి ఫిర్యాదు చేస్తామని అన్నారుబంగారం పోయింది అని బాధితులు ఫిర్యాదు చేసిన స్పందించటం లేదు అనే ఆరోపణలపై స్థానిక ఎస్పై శివరామ కృష్ణని వివరణ కోరగా అట్లాంటిదేమీ లేదు మంత్రి పర్యటన వల్ల కాస్త అలస్యం అయిన మాట వాస్తవమే ఉన్నారు శుక్రవారం రాత్రి మా సిబ్బందిని ఘటన స్థలం వద్దకి పంపించి విచారణ చేపిస్తున్నామని అన్నారు

## కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలెమ్ రాజుకు ఘన వీడ్కోలు

రుద్రంపూర్, జులై 31 ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం. షాలెమ్ రాజు శుక్రవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా రుద్రంపూర్ ఆర్‌సీఓఏ క్లబ్‌లో అధికారులు, గుర్తింపు పొందిన కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. 38 ఏళ్ల సుదీర్ఘ సేవలో బొగ్గు ఉత్పత్తి, గనుల భద్రత, ఉద్యోగుల సంక్షేమానికి ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఇల్లందు, కొత్తగూడెం ఏరియాల్లో జీఎంగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి ఏరియా అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. పదవీ విరమణ సందర్భంగా షాలెమ్ రాజు మాట్లాడుతూ, సింగరేణిలో సేవలందించడం తనకు గర్వకారణమని, సహకరించిన యాజమాన్యం, అధికారులు, ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన



దంపతులను శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.

## జంగాల కాలనీ బజార్ లో సీసీ రోడ్లు లేక అంతా బురదమయం

*ఏన్కూరు, జూలై 31, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన ఏనుకూరులోని జంగాల కాలనీలో సీపీయం బృందం స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సీపీయం బృందం దృష్టికి అనేక సమస్యలను జంగాల కాలనీ వాసులు తీసుకువచ్చారు. ముఖ్యంగా ప్ర ధానమైన సమస్యలు..వానలు కురిస్తే జంగాల కాలనీలో



మొత్తం సీసీ రోడ్డు లేక..బురదమయం కావడం..నడవడా నికి కూడా వీల్లేకుండా ఉండటంతో నానా ఇబ్బందులు పడుతున్నామని..కరెంటు స్తంభాలు లేక అంధకారంలో నివ సిస్తున్నామని..పాములు..తేలులు..రాత్రి వేళల్లో దోమలమయంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని..అయినా గాని రెవెన్యూ డిపార్ట్మెంట్ గాని..గ్రామ పంచాయతీ అధికారులు గాని పట్టించుకునే పరిస్థితి లేదని సీపీయం బృం దం దృష్టికి కాలనీవాసులు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఏన్కూరు సీపీయం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరావు మాట్లాడుతూ..కంప్యూటర్ యుగంలో కూడా మండల కేంద్రంలో ఉన్న జంగాల కాలనీలో ఇలాంటి దు స్థితి ఏర్పడటం సిగ్గు చేటు అని ఆయన అన్నారు.అధికారులు దిగివచ్చి జంగాల వాసులకు వెంటనే సీసీ రోడ్లు వే యాలని..విద్యుత్ స్తంభాలను వెంటనే వేయాలని ఆయన అన్నారు.లేదంటే సోమవారం రోజున మండల తహసి ల్దార్ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ డే కార్యక్రమం జరక్కుండా జంగాల కాలనీ వాసులతో ధర్నా నిర్వహిస్తామని ఆ యన హెచ్చరించారు.అధికార పార్టీ నాయకులు ఓట్లపుడే వస్తున్నారు తప్ప ఏళ్ల దుస్థితిని పట్టించుకునే నాథుడే లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఏర్పుల రాములు ఇటికాల లెనిన్,బు చ్చాల వెంకటేశ్వర్లు,గోపి,పగడయ్య, నాగమ్మ,జానమ్మ, కడమంచి లక్షీ మ్మ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మున్సిపల్ కౌన్సిలర్ల శిక్షణకు వైరా ప్రతినిధుల హాజరు

*వైరా టౌన్ జులై 31 (ప్రభాతవార్త)*

హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ నిమ్మతోట శ్రావణి, 16వ వార్డు కౌన్సిలర్ రాచబంటి బలరామయ్య, 17వ వార్డు కౌన్సిలర్ బత్తుల సుమతి, 18వ వార్డు కౌన్సిలర్ గోరంట్ల శ్రీదేవి, వైరా మున్సిపాలిటీ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ బండారు వెంకట్రావు పాల్గొన్నారు. శిక్షణలో మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్ల విధులు, బాధ్యతలు, తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం-2019, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమృత్, స్వచ్ఛ భారత్ మిషన్ వంటి పథకాల అమలు, మున్సిపాలిటీలకు అందే నిధుల వినియోగం, పట్టణాభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ టి. కె. శ్రీదేవి, జాయింట్ డైరెక్టర్లు మమత, సంధ్య తదితర అధికారులు పాల్గొని శిక్షణ అందించారు. కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధులు పట్టణ పాలనలో మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు అవసరమైన మార్గదర్శకాలు పొందారు.



## కామేపల్లి సొసైటీ కార్యదర్శి గాదె నాగయ్య అందించిన సేవలు

**అభినందనీయం 39 ఏళ్లు బాధ్యతగా పనిచేసి వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచారు**

పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, పాలకవర్గ సభ్యులు నాగయ్య సేవలను అభినందించి ఘనంగా సన్మానించిన గ్రామస్తులు, రైతులు, వ్యవసాయ అధికారులు, రాజకీయ పక్షాల నాయకులు

*కామేపల్లి, జూలై 31 ప్రభాత వార్త:*

కామేపల్లి ప్రాథమిక సహకార పరపతి సంఘంకార్యదర్శి గాదె నాగయ్య గత 39 ఏళ్లుగా అందించిన సేవలు అభినందనీయమని సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, పాలకవర్గ సభ్యులు, మాజీ సొసైటీ అధ్యక్షులు కీసర విష్ణువర్ధన్ రెడ్డి, డిసిసిబి మాజీ బ్యాంక్ మేనేజర్ కత్తి ఉమామహేశ్వరరావు, స్థానిక డిసిసిబి బ్రాంచ్ సిబ్బంది, ఖమ్మం ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు, ఏవో బి.తారా దేవి, ఏ ఈ ఓ లు అన్నారు.కామేపల్లి సొసైటీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యదర్శి గాదె నాగయ్య పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నాగయ్య సుజాత దంపతులకు శాలువా కప్పి



పూలమాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించారు.నాగయ్య బాధ్యతాయుతంగా సమర్థవంతంగా, అంకితభావంతో విధులు నిర్వహించి రైతులకు విశిష్ట సేవలందించి వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచారనిఅన్నారు.వారు అందించిన సేవలు రైతులకు, బ్యాంకు సమగ్ర అభివృద్ధికి, ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడ్డాయి అన్నారు.బ్యాంకు అభివృద్ధిలో, రైతుల అభ్యున్నతిలో, అన్నదాతలకు సేవలు అందించడంలో గాదె నాగయ్య విశిష్ట సేవలు అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.ఘనంగా నిర్వహించిన ఈ పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు అజ్మీర హరినాయక్, అజ్మీర రాందాస్ నాయక్, జర్పల రామారావు, మాజీ సొసైటీ డైరెక్టర్ అంతోటి అచ్చయ్య, రైతులు సామ మోహన్ రెడ్డి, వింజం నాగభూషణం, భాగం రంగారావు, సొసైటీ సిబ్బంది, గ్రామస్తులు కోటగిరి రాము, కేసగాని నాగయ్య, గౌడ సంక్షేమ సంఘం నేతలు ముత్యం రామకృష్ణ, మట్టా ఉప్పలయ్య, కామేపల్లి, కారేపల్లి, ఇల్లందు సొసైటీల కార్యదర్శి, మద్దిన్ని నరసింహారావు, మురళి, ఏపూరి మల్లికార్జున్, జి.వెంకటరమణ, గాదె వెంకటనారాయణ, గాదె సత్యం, ఎన్నమాల శ్యాం, వాసంశెట్టి వసంతరావు, చిప్పలపల్లి రఘుపతి తదితరులు పాల్గొని గాదె నాగయ్య ను ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసిస్తూ అభినందించి పదవి విరమణ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు పలకడం జరిగింది.

## యూనిఫాం స్టిచ్చింగ్ లో మెలుకువలను వివరించిన మెప్మా పీడీ...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:*

జమ్మికుంట మెప్మా సంఘ సభ్యులు స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్ చేయు కేంద్రాలను మెప్మా పిడి స్వరూప రాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం స్కూల్ యూనిఫాం కుట్టే కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. టైలర్ లకు పలు సూచనలు చేస్తూ యూనిఫాం కుట్టే ప్రతి టైలర్ 12 అంశాలైన సూత్రాలను దృష్టిలో పెట్టుకొని పిల్లలకు నాణ్యతగా యూనిఫాం కుట్టి అందించాలన్నారు. నేడు వెల్ఫేర్ పాఠశాలలో యూనిఫాం అందించాలని, ఆగష్టు నెల 10వ తేదీ వరకు స్కూల్ పిల్లలకు యూనిఫామ్ లు ఇవ్వాలని పీడీ ఆదేశించారు. పీడీ స్వయంగా స్టిచ్చింగ్ చేసి స్టిచ్చింగ్ మెలుకువలు తెలిపారు. ఆర్పి, ఓబిల రివ్యూ సమావేశానికి మెప్మా పిడి స్వరూప రాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడి స్వరూప రాణి బి.ఎల్. వో వర్క్ లేని అర్పిలు, ఓబిలతో మెప్మా కార్యక్రమాలు బ్యాంక్ లింకేజ్, కొత్త సంఘాల ఏర్పాటు, చీరల పంపిణీ, సంఘ సభ్యుల ఆధార్ సీడింగ్ వంటి అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించగా వారం రోజుల వ్యవధిలో పెండింగ్ పనులు పూర్తి చేస్తామని అర్పిలు తెలిపారు.మళ్ళీ నిర్వహించే ప్రత్యేక సమావేశం వరకు పెండింగ్ లో ఉన్న అన్ని పనులు పూర్తి చేయాలని అర్పిలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెప్మా డి.ఏం.సి శ్రీవాణి, టి.ఎల్.ఎఫ్. ఓబీలు గీత, జ్యోతి, సి ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు విజయ, అభేదభాను, మాలతి, సంధ్య, ఉమ, శిరీష, శ్రీదేవి, శ్రీలతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యారంగంలో.. నాలుగు దశబ్దాల ఆయన సేవలు.. మరవలేనివి..

### పూర్వ విద్యార్థులు.. ప్రజాప్రతినిధులు..

*జమ్మికుంట/ హుజురాబాద్ , ప్రభాతవార్త:*

భారతదేశ భవితవ్యం నాలుగు గోడల మధ్యనే నిర్మించబడుతుందన్న నగ్నసత్యానికి నాలుగు దశబ్దాల పాటు విద్యారంగంలో తనవంతు బాధ్యతలను వృత్తిని దైవంగా భావించి వేలాది మంది విద్యార్థులకు విద్యారంగంలో ఊపిరిపోసి విశిష్ట సేవలు అందించిన జమ్మికుంట బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్ శుక్రవారం పదవి విరమణ



సందర్భంగా పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు. జమ్మికుంట బాలికల పాఠశాలలో పలు ప్రభుత్వ పాఠశాలలో గతంలో పనిచేసి జమ్మికుంట మండల ఇంచార్జి మండల విద్యాధికారిగా సంవత్సరాల పాటు పనిచేసి విద్యారంగాన్ని ఒక చక్కటి క్రమశిక్షణలో పెట్టిన ఘనత దామెర సుధాకర్‌కు దక్కుతుందని మాజీ ఎంపిటిసి వాసాల రామస్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు సుంకరి యాదయ్య, పంతాటి రవీందర్‌లు కొనియాడారు. నాలుగు దశాబ్దాల కాలంలో వేలాది మంది విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దిన దామెర సుధాకర్ ఉపాధ్యాయ లోకానికి ఆదర్శమని అన్నారు. చక్కటి క్రమశిక్షణ కల్గిన ఉపాధ్యాయునిగా నిత్యం తన వృత్తిని దైవంగా భావించి సామాజిక బాధ్యతతో 40 వసంతాలు విద్యారంగంలో సేవలు అందించిన దామెర సుధాకర్, ఆయన సతీమణిని పాఠశాల ఆవరణలో ఘనంగా శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఏ రషీద్, కొంగల కుమార్, మారపెల్లి అజయ్‌లు పాల్గొని ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డు ముంపు ప్రాంతాన్ని రక్షించండి అంటూ.. మున్సిపల్ చైర్మన్‌కు మొర..

**సర్వసభ్య సమావేశంలో 38 అంశాలు ఏకగ్రీవ తీర్మాణం..**

*జమ్మికుంట/ హుజురాబాద్ , ప్రభాతవార్త:*

వర్షాలు కురుస్తున్నాయి.. వరదలు ముంచుకొస్తున్నాయి మహాప్రభో.. హౌసింగ్ బోర్డు ముంపు ప్రాంతాన్ని కాపాడండి.. 200 కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారంటూ కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశంలో శుక్రవారం వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ మున్సిపల్ చైర్మన్‌కు మొరపెట్టుకున్నారు. హౌసింగ్ బోర్డు, అంబేద్కర్ కాలనీ, కృష్ణకాలనీ, పలు లోతట్టు ప్రాంతాలు జమ్మికుంట పట్టణంలో గత 12 సంవత్సరాలుగా ఎన్నికల నినాదంగా మిగిలిపో యాయని ఇప్పటికే పలుమార్లు కాలనీ ప్రజలు వరద నీటిలో మునిగిపోయి సర్వం కోల్పోయారని ఇప్పటికైన మున్సిపాలిటీ నుండి ప్రత్యేక నిధులు కేటాయించి, వరద కాల్వ నిర్మించి ప్రజలను కాపాడాలంటూ కౌన్సిలర్ స్వర్ణలత నరేష్ సమావేశంలో మొరపెట్టుకున్నారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధ్యక్షతన జరిగిన సమావేశానికి మున్సిపల్ కమీషనర్ మల్లిఖార్జున్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు హాజరైయ్యారు. మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు, లికేజీ వాటర్ పనులకు, వాహనాల మరమ్మత్తుల కోసం, జనరేటర్ మరమ్మత్తుల కోసం, సిసి కెమెరాలు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు కోసం, ఫోన్ కనెక్షన్స్‌లతో పాటు స్థానిక గాంధీచౌక్ పథకం జెండా పున:రుద్ధరించేందుకు 38 అంశాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టేందుకు మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించగా, అందులో పేర్కొన్న 38 అంశాలను ఏకగ్రీవంగా తీర్మాణం చేసారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహ్మద్ ముంతాజ్ అలీ (జావిద్), మున్సిపల్ కౌన్సిలర్లు, మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ వికాస్, జెఎఓ రాజశేఖర్ రెడ్డితో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

